జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 310 విశాఖపట్నం | సోమవారం 25 జులై 2022 | 8 పేజీలు | వెల : 5.00

విజయవాడ నగరంలో
రాఘవయ్య పార్క్ వద్ద గల
మన ఆఫీస్ లో
స్నేహా గ్రూప్ సభ్యులకు
సమావేశాలు
నిర్వహించుకునేందుకు
40 మంది వరకు
అవకాశం కల్పించబడును.



వివరాలకు సంప్రదించండి
9000621111, 9440137451
76600 27670, 9908991763

# కుప్పం పరిస్థితి తారుమారు అవుతుందా..?




తిరుపతి, జూలై 24, :ఆపరేషన్ సక్సెస్ బట్ పేషెంట్ డెడ్ అన్నట్టుగా ఆ కీలక మున్సిపాలిటీలో వైసీపీ పరిస్థితి ఉందట. రాష్ట్రవ్యాప్తంగా చర్చగా మారినచోట గ్రూపుల కుప్పగా తయారై తన్నుకుంటున్నారట నాయకులు. పదవులు చేపట్టాక పరిస్థితి మారిపోయిందనేది కేడర్ చెప్పేమాట. అదెక్కడో ఈ స్టోరీలో చూద్దాం. కుప్పంలో సార్వత్రిక ఎన్నికల నుంచి పంచాయితీ, పరిషత్, మున్సిపల్ ఎన్నికల వరకు పక్కాగా గేమ్ ప్లాన్ రచించింది వైసీపీ. ఆ వ్యూహాలకు అనుగుణంగా ఫలితాలు సాధించింది. కుప్పంలో జరిగిన తొలి మున్సిపల్ ఎన్నికల్లో 25 వార్డులకుగాను 19 చోట్ల వైసీపీ అభ్యర్థులు గెలిచారు. ఈ విజయం టీడీపీకి పెద్ద షాక్ ఇచ్చింది. 2024లో ఎమ్మెల్యే సీటే లక్ష్యంగా అధికారపార్టీ పావులు కదుపుతున్న వేళ.. కొత్త రగడ చర్చగా మారింది. మున్సిపల్ ఎన్నికలు జరిగి ఏడాది తిరక్కుండానే నేతలు తన్నులాటలు పరిస్థితిని మార్చేసిందటమున్సిపల్ కౌన్సిలర్లు అంతా ఎవరికి వారు యమునా తీరే అన్నట్టుగా ఉంటున్నారట. లోకల్ కేడర్‌కు కూడా అందుబాటులో ఉండటం లేదని ఆరోపిస్తున్నారు. సమస్యలపై చెప్పుకొందామన్నా ఎవరూ పట్టించుకోవడం లేదని.. ఎవరికి చెప్పాలో కూడా తెలియడం లేదని వాపోతున్నారట పార్టీ కేడర్. మున్సిపల్ ఛైర్మన్‌గా డాక్టర్ సుధీర్ ఉన్నారంటే ఉన్నట్టు అని చెప్పుకోవాల్సి వస్తోందట. ఆయన్ని ఉత్సవ విగ్రహంగా కూర్చోబెట్టి మొత్తం వ్యవహారాలన్నీ వైస్ ఛైర్మన్ మునుస్వామి నడిపిస్తున్నారనేది పార్టీలో వర్గం ఆరోపణ. ఇది సుధీర్ వర్గానికి అసలు రుచించడం లేదట. ఇంతలో 19 కౌన్సిలర్లలో 11 మంది ఛైర్మన్ సుధీర్‌పై మంత్రి పెద్దిరెడ్డికి ఫిర్యాదు చేశారట.ఛైర్మన్ పట్టించుకోకపోవడం వల్ల వార్డుల్లో ఎలాంటి పనులు చేయలేకపోతున్నామని కౌన్సిలర్లు మంత్రికి చెప్పినట్టు తెలుస్తోంది. ఇదే కాదు.. మున్న 19 మందిలో కొందరు సుధీర్ వెంట.. కొందరు ఎమ్మెల్సీ భరత్ వెంట.. ఇంకొందరు మంత్రి శిబిరంలో కొనసాగుతున్నారు. ఈ గ్రూపుల గోల చూశాక.. కుప్పంలో గెలిచామన్న సంతోషం కూడా ఆవిరవుతోందని శ్రేణులు వాపోతున్నాయట. మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి కోసం 67 కోట్ల పనులు ప్రతిపాదనలు పంపినా.. వాటి గురించి పట్టించుకునే వారే లేరట. ఈ నిర్లక్ష్యం రానున్న రోజుల్లో తమ సీటుకు.. పార్టీకి ప్రతికూలంగా మారే ప్రమాదం ఉందనేది కొందరు కౌన్సిలర్ల ఆందోళన.టీడీపీ నుంచి గెలిచిన కౌన్సిలర్ హఫీజ్‌ను మరో వైస్‌ఛైర్మన్ చేయడం వైసీపీ కౌన్సిలర్లు జీర్ణించుకోలేకపోతున్నారట. పార్టీ కోసం తాము కష్ట పడితే.. పార్టీ మారిన వారికి పదవులు ఎలా కట్టబెడతారని ఇప్పటికీ ప్రశ్నలు సంధిస్తున్నారు. కుప్పం వైసీపీ ఇంఛార్జ్‌గా ఉన్న ఎమ్మెల్సీ భరత్, మంత్రి పెద్దిరెడ్డి స్వయంగా పర్యవేక్షిస్తున్నా.. గ్రూప్‌వార్ పీక్స్‌కు చేరుకోవడం కేడర్‌కు మింగుడు పడటం లేదు. కలిసి సాగకపోతే 2024 నాటికి పార్టీ బలపడేది ఎలా అనేది కొందరి ప్రశ్న. ఇప్పటికే పలుమార్లు స్థానిక నేతలకు పార్టీ పెద్దలు క్లాస్ తీసుకున్నా.. ఏదో ఒక సమస్య తెరపైకి వస్తోంది. అయితే కుప్పం మున్సిపాలిటీలో వైసీపీ నేతల మధ్య తలెత్తిన గొడవలు మాత్రం ఓ రేంజ్‌లో ఉన్నాయి. మరి.. వీటిని పార్టీ పెద్దలు ఎలా పరిష్కరిస్తారో చూడాలి.

# జలాశయాలకు జలకళ..



శ్రీశైలం, ప్రజాపాలన ప్రతినిధి: నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతుంది. ఎగువ నుంచి సాగర్‌కు 76,495 క్యూసెక్కుల వరద వస్తుండగా, 1,992 క్యూసెక్కులు దిగువకు వెళ్తున్నది. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 591 అడుగులు, ప్రస్తుతం 541 అడుగులుగా ఉంది. సాగర్ పూర్తిస్థాయి నీటినిల్వ 312.04 టీఎంసీలు కాగా, ఇప్పుడు 190.41 టీఎంసీల వద్ద నీరు నిల్వ ఉన్నది. అలాగే శ్రీశైలం ప్రాజెక్టుకు 62,391 క్యూసెక్కులు వస్తుండగా, రెండు గేట్ల ద్వారా 1,15,876 క్యూసెక్కుల నీరు విడుదలవుతున్నది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులకుగాను 882.20 అడుగులు ఉన్నది. శ్రీశైలంలో 215 టీఎంసీల నీటిని నిల్వ ఉంచవచ్చు. ఇప్పుడు 200 టీఎంసీల నీరునిల్వ ఉన్నది. ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండటంతో కుడి, ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది. జూరాల ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. జలాశయంలోకి 47 వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతున్నది. 42,621 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జూరాల పూర్తిస్థాయి నీటిమట్టం 318 అడుగులు కాగా, ప్రస్తుతం 317 అడుగులు ఉంది. ప్రాజెక్టు గరిష్ఠ నీటినిల్వ 9.657 టీఎంసీలకుగాను 7.627 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది.

# నీరజ్ చోప్రాకు జగన్ అభినందనలు




అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి: ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్–2022లో అద్వితీయ ప్రదర్శన కనబరిచి సిల్వర్ మెడల్ సాధించిన భారత జావెలిన్ స్టార్, ఒలింపిక్స్ గోల్డ్ మెడలిస్ట్ నీరజ్ చోప్రాకు ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభినందనలు తెలియజేశారు. 'వరల్డ్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో రజతం సాధించిన సుబేదార్ నీరజ్ చోప్రాకు అభినందనలు. చాంపియన్ నీరజ్ చోప్రా మరోసారి భారతదేశ కీర్తిని ఇనుమడింప చేశాడు'అని సీఎం జగన్ ట్విట్టర్‌లో కొనియాడారు. కాగా, అమెరికాలోని యుజీన్‌లో వేదికగా జరుగుతున్న ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా ఫైనల్‌లో నాలుగో ప్రయత్నంలో 88.13 మీటర్ల దూరం జావెలిన్‌ను విసిరిన నీరజ్ చోప్రా రజత పతకం సాధించాడు.

# నేడు రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము ప్రమాణం..

## 21 తుపాకులతో గౌరవ వందనం



న్యూఢిల్లీ : భారత 15వ రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము సోమవారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఆ తర్వాత 21 తుపాకులతో గౌవర వందనం స్వీకరించనున్నారు. ఉదయం 10.15గంటలకు పార్లమెంట్ సెంట్రల్ హాలులో జరిగే ఈ వేడుకలో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ ఆమెతో రాష్ట్రపతిగా ప్రమాణం చేయిస్తారని కేంద్ర హోం మంత్రిత్వశాఖ తెలిపింది. వేడుకకు ముందు పదవీ విరమణ చేసిన రాష్ట్రపతి, కొత్తగా ఎన్నికైన రాష్ట్రపతులు ఊరేగింపుగా పార్లమెంట్‌కు చేరుకుంటారని హోంశాఖ పేర్కొంది. ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ ఎం వెంకయ్యనాయుడు, ప్రధాని నరేంద్ర మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్రమంత్రులు, గవర్నర్లు, ముఖ్యమంత్రులు, దౌత్య కార్యాలయాల చీఫ్‌లు, (మిగతా 2లో..)



# తెలుగు రాష్ట్రాల మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ అరెస్టు

అమరావతి : ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్‌గా ఉన్న హైదరాబాద్‌కు చెందిన సుంకర ప్రసాద్ నాయుడును అనంతపురం జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు . అతనితోపాటు మరో 15 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి ఒక ఫిస్టోల్, 16 తుటాలు, స్కార్పియో, ఇటీయాస్, బుల్లెట్, వాహనాలతో పాటు రూ. 6.50 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నామని జిల్లా ఎస్పీ ఫక్కీరప్ప మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈనెల 20న గుంతకల్లుకు చెందిన ఆకుల వ్యాపారి వెంకటేశ్ కిడ్నాప్ కేసులో గుంతకల్లు పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి సుంకర ప్రసాద్ నాయుడుని డోన్ సమీపంలోని ఓబుళాపురంపై మిట్ట వద్ద అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో గత కొన్నేళ్లుగా హత్యలు, కిడ్నాపులు, బలవంతపు వసూళ్లు, దొంగతనాలకు పాల్పడ్డారని వివరించారు. రెండు దశాబ్దాలకు పైగా నేర చరిత్ర ఉన్న సుంకర ప్రసాద్ నాయుడిపై రెండు తెలుగు (మిగతా 2లో..)

# జగన్ సర్కార్‌పై ప్రజలకు నమ్మకం పోయింది: చంద్రబాబు



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని విలీన గ్రామాల ప్రజలు చేస్తున్న డిమాండ్‌పై టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. జగన్ సర్కార్‌పై నమ్మకం కోల్పోవడం వల్లనే విలీన గ్రామాల్లో ప్రజలు ఆందోళన చేస్తున్నారని ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అన్నారు. వరద బాధితులను ఆదుకోవడంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని ఆరోపించారు.వరద బాధితులు గత 14 రోజులుగా బురద నీటిలోనే జీవితాలు వెల్లదీస్తున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేదని చంద్రబాబు మండిపడ్డారు. జగన్ సర్కార్ నిర్వాకం కారణంగానే ఏపీలో విలీనం చేసిన గ్రామాల ప్రజలు తెలంగాణకు వెళ్లాలనే డిమాండ్‌ను తెరపైకి తీసుకొస్తున్నారని మండిపడ్డారు. వరదల కారణంగా ప్రజలు కరెంటు, నీరు లేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఇప్పటికీ తాగేందుకు నీరు లేదని, విద్యుత్తు సరఫరా అనేక చోట్ల పునరుద్ధరణ జరగలేదని చంద్రబాబు తెలిపారు. విలీన మండలాల్లో దాదాపు 14 రోజులుగా విద్యుత్ సరఫరా లేదని, అయినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని చంద్రబాబు ఆరోపించారు. అధికారులు ఆయా గ్రామాల ప్రజలను పట్టించుకోక పోవడంతోనే వారు రోడ్డెక్కుతున్నారని అన్నారు.వరదలు తగ్గి వారం రోజులు కావస్తున్నా విద్యుత్ సరఫరాను ఎందుకు పునరుద్ధరించలేదని చంద్రబాబు ప్రశ్నించారు. విలీన మండలాల్లో బాధితులకు ఇప్పటి వరకూ సాయం అందలేదన్నారు. అందుకే విలీన మండలాల్లోని ప్రజలు తమను తెలంగాణలో కలపాలని డిమాండ్ చేస్తున్నారని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. అక్కడ ప్రజలు పడుతున్న అవస్థలను తెలుసుకోవాలని, వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జగన్ మాటలు, గాలి పర్యటనలు మానుకోవాలని చంద్రబాబు హితవు పలికారు. రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో విలీనమైన గ్రామాలను తెలంగాణలో కలపాలనే డిమాండ్ ఇటీవలి గోదావరి వరదల నాటి నుంచి వినిపిస్తున్న సంగతి తెలిసిందే. పోలవరం, విలీన గ్రామాలపై కూడా రాజకీయాలు వేడెక్కాయి.

# మంకీపాక్స్‌పై కేంద్రం అప్రమత్తం..

## ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం



న్యూఢిల్లీ: దేశంలో మంకీపాక్స్ కేసులు పెరుగుతున్నాయి. తాజాగా నాలుగో కేసు నమోదైంది. ఢిల్లీకి చెందిన ఓ వ్యక్తిలో మంకీపాక్స్ వైరస్‌ను గుర్తించారు. దీంతో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ అప్రమత్తమైంది. మంకీపాక్స్‌పై ఆదివారం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించింది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ (డీజీహెచ్‌ఎస్) ఆధ్వర్యంలో ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.కాగా, ఢిల్లీలో తొలి మంకీపాక్స్ కేసు నమోదైంది. 31 ఏండ్ల వ్యక్తికి ఈ వైరస్ సోకింది. బాధితుడు జ్వరం, చర్మంపై దద్దుర్లతో ఆసుపత్రిలో చేరాడు. ప్రస్తుతం లోక్ నాయక్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. (మిగతా 2లో..)



ప్రజా సమస్యలను మీడియా ద్వారా
ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా
ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294
నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని
గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో
మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని
(Master Key) సాధిద్దాం

వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

# మంకీపాక్స్‌పై కేంద్రం అప్రమత్తం..

(మొదటి పేజీ తరువాయి)

అతడికి ఎలాంటి విదేశీ ట్రావెల్ హిస్టరీ లేదని అధికారులు తెలిపారు. అయితే ఇటీవల హిమాచల్‌ప్రదేశ్‌లోని మనాలీలో జరిగిన ఒక స్టేజ్ పార్టీకి హాజరయ్యాడని చెప్పారు. మరోవైపు కేరళలో ఇప్పటికే మూడు మంకీపాక్స్ కేసులు నమోదయ్యాయి. ఈ నెల 14న తొలి మంకీపాక్స్ కేసు వెలుగులోకి వచ్చింది. ఆ తర్వాత దుబాయ్ నుంచి కన్నూర్‌కు వచ్చిన 31 ఏండ్ల వ్యక్తికి ఈ నెల 18న మంకీపాక్స్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. అలాగే ఈ నెల 22న కేరళలో మూడో కేసు బయటపడింది. అనేక దేశాల్లో వేగంగా వ్యాపిస్తూ ఆందోళన కలిగిస్తున్న మంకీపాక్స్‌ను గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీగా ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) శనివారం ప్రకటించింది.

# నేడు రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము ప్రమాణం..

(మొదటి పేజీ తరువాయి)

పార్లమెంట్ సభ్యులు, ప్రధాన సైనిక అధికారులు కార్యక్రమానికి హాజరుకానున్నారు. వేడుక అనంతరం రాష్ట్రపతి సెంట్రల్ హాలు నుంచి రాష్ట్రపతి భవన్‌కు చేరుకుంటారు. అక్కడ నూతన రాష్ట్రపతి ఇంటర్ సర్వీసెస్ గౌరవ వందనం సమర్పించనున్నది. ఇదిలా ఉండగా.. రాష్ట్రపతి ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా కొన్ని ప్రభుత్వ కార్యాలయాలను పాక్షికంగా మూసివేయాలని సిబ్బంది వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆదేశించింది.

## తెలుగు రాష్ట్రాల మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రాలలో ఇప్పటి వరకు 11 కేసులు నమోదు అయ్యాయని వెల్లడించారు. గత నెల 29 న స్వామీజీ ముత్యాల గంగరాజును కిడ్నాప్ చేసి రూ. 24 లక్షలు డిమాండ్ చేసి వసూలు చేశాడని ఎస్పీ వివరించారు. సుంకర ప్రసాద్ నాయుడి ముఠాను చాకచక్యంగా పట్టుకున్న గుంతకల్లు డీఎస్పీ బృందాన్ని అభినందించారు.

# మహానాడు ఊపుతో జనాలు

విజయవాడ, జూలై 24, :చంద్రబాబు ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధమవుతున్నారు. మహానాడు తెచ్చిన ఊపుతో ఆయన జనంలోకి వెళుతున్నారు. బాగానే ఉంది. తాను అభ్యర్థులను ఎన్నికలకు ఆరు నెలల ముందే ప్రకటిస్తామని చంద్రబాబు పదే పదే చెప్పారు. పార్టీలో ఎవరు కష్టపడితే వారికే టిక్కెట్లు అని కూడా ఖరాఖండీగా చెప్పారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితిని చూస్తే కొన్ని జిల్లాల నేతలు తప్ప ఎక్కువ మంది నేతలు ఇప్పటికీ యాక్టివ్ గా లేరు. నియోజకవర్గాల్లో నేతలను యాక్టివ్ చేయడం కోసమే మినీ మహానాడులను ఏర్పాటు చేసుకుంటున్నారు. కానీ జనసమీకరణకు మాత్రం ఖర్చు తాము భరించలేమని కొందరు నేతలు చేతులెత్తేసినట్లు కనపడుతుంది. నిధుల కోసం కేంద్ర కార్యాలయం కోసం ఎదురు చూస్తున్నారు. గత ఎన్నికల్లో ఎక్కువ ఖర్చు పెట్టి కొందరు ఉన్న సొమ్మునంతా ఖర్చు చేసుకున్నారు. ఎన్నికల్లో పోటీ చేయాలంటే పార్టీ ఇచ్చే నిధులు అరకొర ఉంటాయి. అవి ఏమాత్రం సరిపోవు. తాము అప్పో సప్పో చేసి ఎన్నికలకు నిధులు ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఉన్న ఆస్తులను కూడా అమ్ముకోవాల్సి ఉంటుంది. మంత్రాలయం టీడీపీ ఇన్‌ఛార్జి తిక్కారెడ్డి అన్నట్లుగానే వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రాకపోతే ఆత్మహత్యే శరణ్యమని ఆయన అన్న మాట అక్షర సత్యమని అనేక మంది నేతలు అంటున్నారు. అందుకే నేతలు ఎన్నికలకు రెండేళ్లకు ముందుగానే ఖర్చు చేయడానికి ఇష?టపడటం లేదు. మరో ముఖ్యమైన విషయం ఏంటంటే మినీ మహానాడులు జిల్లాలోని ఒక నియోజకవర్గంలోనే జరుగుతున్నాయి. ఉదాహరణకు మదనపల్లె లో మినీ మహానాడు జరిపితే అక్కడ అభ్యర్థికి మాత్రమే కొంత ప్రయోజనం ఉంటుంది. ఇతర నియోజకవర్గాల నేతలకు ఏ మాత్రం ప్రయోజనం లేదు. అందుకే రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాలు, కోస్తాంధ్రలోని కొన్ని నియోజకవర్గాలు, ఉత్తరాంధ్రలోని నాలుగు ఉమ్మడి జిల్లాల్లోని పదిహేను నియోజకవర్గాల్లో నేతలు ఖర్చుకు వెనకాడుతున్నారని కేంద్ర కార్యాలయానికి వచ్చిన నివేదికను బట్టి తెలుస్తోంది. దీంతో పాటు ఇప్పటి వరకూ రాష్ట్రంలో 30 నియోజకవర్గాలకు ఇన్ ఛార్జులు లేరు. వారిని నియమించేందుకు అనేక సమస్యలను అధినేతకు ఎదురవుతున్నాయి. అందుకే ఇన్‌ఛార్జుల నియామకంలో జాప్యం జరుగుతుంది. అక్కడ కూడా నేతలెవ్వరూ ఖర్చు చేసేందుకు అసలు ముందుకు రావడం లేదు. ఈ రెండేళ్లు మాత్రం చంద్రబాబు ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా అందుకయ్యే ఖర్చును పార్టీయే భరించాల్సి ఉంటుంది. నియోజకవర్గాల్లో నేతలు చేతులు ఎత్తివేయడంతో ఆయన కూడా కొన్ని డిజైన్ చేసిన కార్యక్రమాలను కూడా వాయిదా వేసుకుంటున్నారని పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం. కేంద్ర కార్యాలయం ఖజానాపై భారం ఎక్కువగా పడుతుండటం కూడా పార్టీలో చర్చనీయాంశమైంది. అందుకే ఇటీవల కాలంలో లోకేష్, చంద్రబాబులు తమ పర్యటనలను కుదించుకుంటున్నారు. ప్రధాన కార్యక్రమాలు తప్ప ఇదివరకు మాదిరిగా పార్టీ అగ్రనేతలు జిల్లాల్లో పర్యటించేందుకు వీలులేదన్నది వాస్తవం.

# విశ్వనరునికి సిపిఐ ఘన నివాళి



సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి : మహాకవి విశ్వ నరుడు గుర్రం జాషువా 51 వ వర్ధంతి సమావేశం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం జరిగింది ఈ కార్యక్రమానికి జాషువా అభిమానులు సిపిఐ పార్టీ నాయకులు ఎస్ టి యు ఉపాధ్యాయ సంఘ నేతలు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు ముందుగా గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో స్థానిక సీనియర్ జర్నలిస్ట్ సిపిఐ నాయకులు కేకే మూర్తి ప్రధాన వక్త గా మాట్లాడుతూ మహనీయులు జాషువా గబ్బిలం సాహితీ సంపుటి రచించి మిస్సవ్యాప్తంగా ఎన్నో పేరు ప్రఖ్యాతలు పొందారని అన్నారు ఆయన వ్రాసిన అన్ని రచనలలో సత్య హరిచంద్ర నాటకంలోని కాటిసీను అంశం బహుళ ప్రజాదరణ పొందిందని చెప్పారు పండిత పామరులను ఈ రచన ఎంతో అలరించిందని కేకే వివరించారుఆయనను దళిత కవిగా ఎవరూ భావించలేదని జాషువా కూడా తనకు తానుగా ఎప్పుడూ చెప్పుకోలేదని తన సాహిత్యం అందరికీ చెందుతుందని తరచుగా ఆయన చెప్పేవారని గుర్తు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ ఏఎన్ఆర్ జక్కం మాట్లాడుతూ జాషువా రచనలు సమాజాన్ని ఎంతో ప్రభావితం చేశాయని అన్నారు ఆయన ప్రతిరచన సమాజానికి మార్గ నిర్దేశకం అభివర్ణించారు ఆయన ప్రజల మనసుల్లో ఎన్నటికీ ఆయన సాహిత్యం చిరంజీవియేనని జక్కం చెప్పారు ఈ సందర్భంగా ప్రజానా ట్యమండలి కళాకారులు ప్రసాద్ హరిచంద్ర పద్యాలను ఆలపించి సబికులను అలరింపజేశారు ఈ కార్యక్రమానికి సత్తెనపల్లి నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పి ఇర్మియ అధ్యక్షత వహించారు ఈ సమావేశంలో ఎస్టియు రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎం సుభాని ఏ ఐ టి యు సి అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు సిపిఐ సహాయ ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి సత్తెనపల్లి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వల్లెం లక్ష్మీ చెన్నకేశవ రావు తోట రామ తిరుపతిరావు దాసరి తిరుపతిరావు న్యాయవాదు లు గుజ్జర్లపూడి జై కుమార్ సురేష్ బాబు గుజ్జర్లపూడి జాన్ బాబు సీనియర్ న్యాయవాది బత్తుల ఆది నారాయణ ప్రజానాట్యమండలి నాయకులు సాంబిరెడ్డి ఇవి హరిచ oద్ర ప్రసాద్ మద్ది శ్రీనివాస్ పాల్గొన్నారు

# ప్రజాపాలన వార్తకు స్పందన

**పాఠశాలకు వెళ్లే రోడ్లు చెత్త చెదారాలతో దర్శనం అనీ జులై 22 న ప్రజా పాలన న్యూస్ పేపర్ వచ్చిన కథనాలకు స్పందించిన అచ్చుతాపురం పంచాయతీ అధికారులు**



గోకవరం జులై 24 ప్రజా పాలన ప్రతినిధి :తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం లోతూతూమంత్రంగానే హెచ్చరిక బోర్డులు పంచాయతీ అధికారిలు నిర్లక్ష్యం అచ్యుతాపురం గ్రామంలోని ఎస్సీపేటలో ప్రధాన రహదారి చెత్త చెదారాలతో దర్శనమిస్తున్నాయి పంచాయతీ అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణం.అని అంటున్నారు అధికారులకు సమాచారం అందిన కొన్ని ప్రదేశాలలో హెచ్చరిక బోర్డులు పెట్టి ఈ ప్రదేశాలో చెత్త వేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పడం మాటలకే పరిమితమయ్యాయి.. హెచ్చరిక బోర్డు పెట్టిన ప్రదేశం లోనే చెత్త ఎక్కువగా వేయడంతో గ్రామస్తులు అధికారులనువిమర్శిస్తున్నారు.. మరి చట్టపరమైన చర్యలు చేపడితే చెత్త వేయడానికి ఎవరు వస్తారని ప్రజలు అంటున్నారు.. ఉన్నతాధికారులు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పదేపదే చర్యలు తీసుకోండి అని ఆదేశాలు ఇస్తున్న గ్రామాల్లో అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు మీ నిర్లక్ష్యాన్ని ఆదర్శంగా తీసుకుంటూ కొంతమంది ప్రభుత్వ ఆదేశాలను సైతం పట్టించకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది అని అంటున్నారు..



గ్రామంలో ప్రధాన రహదారిపై అసౌకర్యంగా ఉన్న డ్రైనేజీల్లో చెత్త చెదారం వెళ్లి చేరడంతో ఆ చెత్త చెదారం రోడ్లపైకి వచ్చేస్తుందని పలువురు ఆందోళన వ్యక్తం చెందుతున్నారు.వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని నేపథ్యంలో సీజన్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అని అంటున్నారు అదేవిధంగా పాఠశాలకు వెళ్లే మార్గంలో ప్రధాన ద్వారం సమీపంలో డ్రైనేజీలో చెత్తాచెదారాలతో దుర్వాసన రావడంతో విద్యార్థులకు అంటువాది ప్రభలే ప్రమాదం ఉంటాయని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారుగ్రామంలో డ్రైనేజీ సమస్యను అటు చెత్తాచెదారం విషయాలపై ప్రభుత్వ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి గ్రామంలో ఎటువంటి అంటూ వ్యాధులు తగు చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు ముక్తకండంతో కోరుతున్నారు...

## జగన్ మోహన్ రెడ్డి ఎస్సీలని మోసం చేసి ఓట్లు వేయించుకొని ఎస్సీలకి వచ్చే పథకాలన్నీ ఎత్తి వేయటం అన్యాయం : రాష్ట్ర ఎస్సీ సెల్ టీడీపీ ఉపాధ్యక్షుడు దాసరి కోటేశ్వరరావు



వినుకొండ జులై 24 (ప్రజాపాలన ప్రతినిధి): వినుకొండ నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో పలనాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మరియు వినుకొండ మాజీ శాసనసభ్యులు జి.వి ఆంజనేయులు ఆదేశాలమేరకు వినుకొండ పట్టణం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలోపాల్గొని మాట్లాడిన రాష్ట్రఎస్సీ సెల్ టీడీపీ ఉపాధ్యక్షుడు దాసరి కోటేశ్వరరావు మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు మన రాష్ట్ర ఎస్సీ లకి పథకాలు ప్రవేశపెట్టడం జరిగింది.దానిలో భాగంగా యస్ సి సబ్ ప్లాన్ నిధులు ద్వారాగా సిమెంట్ రోడ్లు, సిమెంట్ కాలువలు,యస్సి కార్పొరేషన్ లోన్లు ఇక యస్సి లకు సంబంధించిన 14పథకాలు ఇవ్వటం జరిగిందని రాష్ట్ర యస్సి సెల్ టీడీపీ ఉపాధ్యక్షుడు దాసరి కోటేశ్వరరావు అన్నారు.కానీ ఈనాడు ఉన్న జగన్ మోహన్ రెడ్డి ఎస్సీలని మోసం చేసి ఓట్లు వేంచుకొని ముఖ్యమంత్రి అయినాక ఎస్సీ లకి వచ్చే పథకాలన్నీ ఎత్తి వేయటం జరిగింది.దానిలో భాగంగా రాష్ట్ర టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజు ఈ నెల 26వ తేదీన విజయవాడలో నిరసన కార్యక్రమం చేయటం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి పల్నాడు జిల్లా మరియు వినుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాదళిత సోదరులు వేలాది మందిగా హాజరుకావాలని ఈ సందర్భముగా తెలియజేశారు.ఈ కార్యక్రమం లో పాలేపోగు చిన్న బాలగురవయ్య,గర్నపుడి ఇస్సరయ్య,గుంజర పున్నాయ్య, శ్రీ రాముల రాంబాబు, శిఖా రామయ్య, ఏనుబర్ల ప్రభు,అమర్తపుడి కోటేశ్వరరావు,బోయలపల్లి చిన్నయెగయ్య,కట్టేంపుడి భర్న, దుపాటి బాబు, మంద ఎగయ్య,మంద యేసు, బీసీపోగు రామస్వామి,మాసిపోగు మరియబాబు,తరితరులు పాల్గొన్నారు.

## వ్యాపారి ఇంట్లో బాణాసంచా పేలుడు.. ఆరుగురు మృతి



పాట్నా : బిహార్ సరన్ జిల్లాలో ఆదివారం భారీ పేలుడు చోటు చేసుకున్నది. చాప్రాలోని ఓ వ్యాపారి ఇంట్లో జరిగిన ఘటనలో ఇప్పటి వరకు ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు భవనం శిథిలాల కింద మరో పదిమంది వరకు చిక్కుకొని ఉంటారని అనుమానిస్తున్నారు. వ్యాపారి ఇంట్లో బాణాసంచ తయారు చేస్తున్న సమయంలో బాణాసంచ పేలినట్లుగా తెలుస్తున్నది. బాణాసంచా పేలుడు శబ్దాలు దాదాపు గంటకుపైగా వినిపించాయని స్థానికులు తెలిపారు.సమాచారం అందుకున్న అధికారులు భవనం శిథిలాల చిక్కుకుపోయిన వారిని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నారు. పేలుడుకు గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు సరన్ ఎస్పీ సంతోష్‌కుమార్ తెలిపారు. ఫోరెన్సిక్, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్‌ను సైతం రంగంలోకి దింపారు. ఖైరా పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఖుదాయి బాగ్‌గ్రామంలో షబ్బీర్ హుస్సేన్ అనే వ్యక్తి ఇంట్లో బాణాసంచా పేలుడు సంభవించిందని ఎస్పీ పేర్కొన్నారు. పేలుడు ధాటికి భవనంలోని ఓ భాగం ఎగిరిపోగా.. మిగతా భాగమంతా అగ్నికీలలకు ఆహుతైంది.

## గుర్రం జాషువా విగ్రహానికి నివాళులు అర్పించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



వినుకొండ జులై 24 (ప్రజాపాలన ప్రతినిధి):వినుకొండ శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఆదేశాల మేరకు నేడు పద్మ భూషణ్, కళా ప్రపూర్ణ, కవికోకిల, కవితా విశారద, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా వర్ధంతి సందర్భంగా నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వినుకొండ పట్టణంలోని స్థానిక గుర్రం జాషువా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుర్రం జాషువా మన వినుకొండ ప్రాంతంలో జన్మించడం మన అదృష్టం అని అన్నారు. జాషువా కవి గారు గొంతెత్తి పద్యాలు పాడితే పండిత వర్గం వారు కూడా మెచ్చుకోకుండా ఉండలేరని, తన పదునైన కవిత్వం ద్వారా సమాజంలోని దురాచారాలను ప్రశ్నించి ఆలోచింపజేసిన కవి గుర్రం జాషువా గారని తెలిపారు. అణగారిన ప్రజల ఆత్మగౌరవం కోసం పాటుబడిన నవయుగ కవి చక్రవర్తి ఆయన. తెలుగు వారికి ఎన్నో ఆణిముత్యాల్లాంటి రచనలను అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పాల్గొన్నారు.

## దళిత గర్జన ను జయప్రదం చేయండి: బాపట్ల పార్లమెంటు యస్.సి సెల్ అధ్యక్షులు బేతపూడి సురేష్‌బాబు



పర్చూరు, జూలై 24, ప్రజాపాలన : జూలై 26న (మంగళవారం) విజయవాడలో జరిగే "దళిత గర్జన"ను జయప్రదం చేయాలని, బాపట్ల పార్లమెంటు యస్.సి సెల్ అధ్యక్షులు బేతపూడి సురేష్ బాబు కోరారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు సంవత్సరాల కాలంలో ఎస్సీ కులాలమీద కక్షకట్టి ఎస్సీ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేయడమే గాక ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించి ఎస్సీల పట్ల సవతి తల్లి ప్రేమ చూపించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బాపట్ల పార్లమెంటు యస్.సి సెల్ అధ్యక్షులు బేతపూడి సురేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో తెలుగుదేశం పార్టీ , కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు ఎస్సీ కులాలను సంక్షేమ , అభి వృద్ధి వైపు నడిపిస్తూ వారి అభ్యున్నతి కోసం , గత ప్రభుత్వాలు పాటుపడితే ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీలు అవమానపడే విధంగా వ్యవహరించడం దుర్మార్గపు ఆలోచనని సురేష్ బాబు విమర్శించారు. యస్.సి కులాల వారి బద్రత , బరోసాకోసం ఏర్పాటు చేసిన యస్.సి , యస్.టి అట్రాసిటీ చట్టాన్ని దుర్వినియోగం చేయడం కోసం యస్.సి లమీద అట్రాసిటీ కేసు పెట్టించడమేనని జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంపై సురేష్ బాబు మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ , కాంగ్రెసు పార్టీలు విదేశీ విద్యకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి పేరుపెట్టి ఒక్కొక్క పేదవిద్యార్థికి సంవత్సరానికి 15 లక్షలు చొప్పున కేటాయించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేశారని గుర్తుచేశారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం విదేశీ విద్యకు అంబేద్కర్ గారి పేరును తొలగించడాన్ని నిరసిస్తూ ఈనెల 26వ తేదీన విజయవాడలోనే ధర్నా చౌక్ వద్ద ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెస్ రాజు గారి ఆధ్వర్యంలో "ధళిత గర్జన" కార్యక్రమం జరుగుతుందని ఆ కార్యక్రమానికి బాపట్ల పార్లమెంటు నియోజకవర్గంలోని దళితులందరూ పెద్దఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు.

## గుర్రం జాషువా వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన సత్తెనపల్లి తెలుగుదేశంపార్టీ నాయకులు



సత్తైనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: అవమానాల నే గెలుపుకి సోపానాలుగా చేసుకొని కలాన్ని ఆయుధంగా మలచుకొని చిత్కారాలు ఎదురైన చోట సత్కారాలు పొందిన రచయిత సామాజిక సమానత్వాన్ని ప్రబోధించిన నవయుగ కవి గుర్రం జాషువా గారి వర్ధంతి సందర్భంగా నాయకులు యన్,టి,ఆర్ భవన్ లో జాషువా గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు సయ్యద్ పెద కరీముల్లా , పల్నాడు జిల్లా తెలుగుదేశంపార్టీ అధికార ప్రతినిధి పూజల వెంకట కోటయ్య, పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు గుర్రం వెంకటేశ్వరరావు, ఏరియా హాస్పిటల్ కమిటీ మాజీ చైర్మన్ కంబాల వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు బండారు నాగరాజు. పోతుగంటి నరసింహారావు, పురుషోత్తం నాయక్, పసుపులేటి లింగేశ్వరరావు, షేక్ ముస్తఫా, షేక్ లాలు, తిరుకొల్లురు హనుమంతరావు, చంద్రపాటి ఇజ్రాయిల్. మరియ బాబు, గంగురు వెంకట్రావు, గాలి ఆంజనేయులు. యం వెంకటేశ్వర్లు. చల్లా మస్తాన్ రావు, సుకమంచి నరసింహారావు, ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ స్వామి వైద్య ఖర్చు నిమిత్తం ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర టిడిపి అధ్యక్షులు బండారు సత్యానందరావు



ఆలమూరు (ప్రజాపాలన ప్రతినిధి) :ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై కాకినాడ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆలమూరు మండల సీనియర్ జర్నలిస్ట్ కోలాటి బైరవ స్వామిపై సోషల్ మీడియాలో వచ్చిన వార్త కథనాలకు స్పందించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు స్వామి వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 10,000 రూపాయల ఆర్థిక సాయాన్ని ఆలమూరు మండలం ప్రెస్ క్లబ్ సభ్యులకు తక్షణసాయంగా అందజేశారు. ఆయనకు ఆలమూరు ప్రెస్ క్లబ్ నుండి కృతజ్ఞతలు తెలిపారు

# పల్లెల సమగ్ర అభివృద్ధే లక్ష్యం



సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి :ప్రభుత్వం ప్రతి సచివాలయ పరిధిలో మెరుగైన వసరుల, వసతుల కల్పనకు రూ. 20 లక్షల నిధులు వెచ్చించనుందని ఈ నిదులను వినియోగించుకొని అభివృద్ధిని వేగవంతం చేయాలని రాష్ట్ర జలవనరుల శాఖ మాత్యులు అంబటి రాంబాబు ప్రజా ప్రతినిధులను అధికారులు ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం ఆదివారం సత్తెనపల్లి మండల పరిధిలోని ఫణిదం గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా గడపగడపకు మంత్రి అంబటి రాంబాబు తిరుగుతూ, ప్రభుత్వ పథకాలను వివరిస్తూ, సంక్షేమ లబ్ధిని, అభివృద్ధి తెలుసుకుంటూ పండుగ వాతావరణంలో గ్రామంలో పర్యటించారు. సాధ్యమైన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తున్నారు. మళ్లీ మీ ఆశీర్వాదం తీసుకోవడానికి మీ దగ్గరకు వచ్చామన్నారు. ఈ మూడేళ్లలో కొరవడిన అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు .సిసి రోడ్లు కల్వర్టులు, సైడ్ డ్రైన్లు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు వంటి మౌలిక వసతులు కల్పనకు సచివాలయ నిధులు వెచ్చించనున్నామని పేర్కొన్నారు. గడపగడప కార్యక్రమంలో వచ్చిన సమస్యలను పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు నియోజకవర్గ యువజన నాయకులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, సంకటి సంసోను, సర్పంచ్ వేమవరపు బుల్లిబాబు, ఎంపిటిసి పల్లె పోగు రాహేలమ్మ భూపతి, సుంకర నాగమల్లేశ్వరి, మర్రి సుబ్బారెడ్డి, అచ్యుత శివప్రసాద్ ,చిలకా జైపాల్ , ఎంపీడీవో సత్యనారాయణ, వు,తహశీల్దార్ నగేష్, కార్యదర్శి వీరంజనేయులు, సచివాలయ సిబ్బంది ,మండల నాయకులు తదితరులు ఉన్నారు.

# చిన్నబోతోన్న గ్రామాలు.. ఆర్థికంగా విలవిల..

## దిక్కుతోచని స్థితిలో సర్పంచులు...

కోనసీమ జిల్లా( ప్రజాపాలన ప్రతినిధి ): ఖాతాల్లో కనిపించకుండా పోయిన నిధుల కోసం సర్పంచులు ఎదురు చూపులు.. సిబ్బంది, కార్మికుల జీతాలకూ సరిపోని పన్నుల ఆదాయం... స్థూలంగా ఇదీ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల దుస్థితి. ఇలాంటి పరిస్థితుల్లో వర్షాలతో తలెత్తుతున్న పారిశుద్ధ్య సమస్య, నీటి కాలుష్యం, అంటు వ్యాధులు పంచాయతీలకు పెనుసవాలుగా తయారవుతున్నాయి. పారిశుద్ధ్య కార్మికులకు జీతాల బకాయిలు, పాడైన తాగునీటి పైపులైన్ల మరమ్మతులకు నిధుల కొరత, బ్లీచింగ్, ముగ్గు, శానిటేషన్ సామగ్రి కొనేందుకూ పంచాయతీలలో పైసల్లేవు. దీంతో చుట్టుముడుతున్న సమస్యలు ప్రజలకు ప్రాణసంకటంగా మారుతున్నాయి. రాష్ట్రంలో పరిస్థితికి ఈ ఘటన అద్దం పడుతుంది. నిధుల మళ్లింపుతో మొదలైన కష్టాలు గ్రామ పంచాయతీలకు ప్రధాన ఆదాయ వనరైన 14, 15 ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు ఛార్జీల బకాయిలకు మళ్లించడంతో మొదలైన సమస్య నుంచి పంచాయతీలు ఇప్పటికీ బయటపడలేదు. దాదాపు రూ. 1,245 కోట్ల ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం మళ్లించింది. తర్వాత రావాల్సిన నిధులేవీ విడుదల కాలేదు. దీంతో పంచాయతీ ఖాతాల్లో మిగులు నిధులు బారీగా తగ్గాయి. గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారానికి ఆర్థికసంఘం నిధులే ఆధారమయ్యేవి. ఏడాదిన్నరగా నిధుల్లేక పంచాయతీల్లో పరిస్థితి అధ్వానంగా మారింది. సాధారణ నిధులు జీతాలకే సరిపోవడంతో.. కాలుష్య నివారణ చర్యలను పంచాయతీలు చేపట్టలేకపోతున్నాయి.

**ఎటు చూసినా సమస్యలే**

గ్రామాల్లో ఇళ్ల నుంచి చెత్త సేకరణకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హరిత రాయబారులకు 6 నెలలుగా జీతాలివ్వాలి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 18 వేల మంది సేవలందిస్తున్నారు. వీరు కాక... గ్రామాల్లో రహదారులు, కాలువలు శుభ్రం చేసే 25వేల మంది కార్మికులకు 5-8 నెలల జీతాలు చెల్లించాలి. దీంతో గ్రామాల్లో పారిశుద్ధ్యం పడకేసింది. గ్రామాల్లో దోమల నియంత్రణ కోసం పంచాయతీలకు కేటాయించిన ఫాగింగ్ యంత్రాలు చాలాచోట్ల వినియోగంలో లేవు. వీటికి ఇంధనం కొనలేక.. 70-80% యంత్రాలు మూలనపడ్డాయి. రక్షిత తాగునీటి పథకాల నిర్వహణ పంచాయతీల్లో అంతంతమాత్రంగా ఉంటోంది. దెబ్బతిన్న పైపులైన్లకు మరమ్మతులు చేయడం, ఓవర్‌హెడ్ ట్యాంకులు శుభ్రం చేయించడంలాంటి కీలక బాధ్యతలను సమర్థంగా చేపట్టడం లేదు. చాలాచోట్ల నిధుల లేమి, నిధులున్న చోట పనులు చేయించినా బిల్లులు వెంటనే వస్తాయో, రావో తెలియని పరిస్థితి. నీటి నమూనాల సేకరణ, కాలుష్య కారక సమస్యల పరిష్కార చర్యలు నామమాత్రంగా ఉంటున్నాయి. సిబ్బంది ప్రతి గ్రామంలో ఏడాదికి రెండుసార్లు నీటి నమూనాలను సేకరించి పరీక్షలు చేయిస్తారు. ఫలితాలు వెలువడ్డాక తీసుకోవాల్సిన చర్యలపై గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం ఇంజినీర్లు, పంచాయతీ కార్యదర్శులు చాలాచోట్ల మీనమేషాలు లెక్కిస్తున్నారు.

**నిలిచిపోయిన ప్రభుత్వ సాయం**

పంచాయతీలకు ప్రభుత్వం నుంచి పలు పద్దుల కింద రావాల్సిన నిధులు ఈ ఏడాదిలో ఇంకా విడుదలకాలేదు. ప్రభుత్వం ఇవ్వాల్సిన తలసరి గ్రాంటు, భూములు, ఆస్తుల రిజిస్ట్రేషన్లపై స్టాంపు డ్యూటీ వాటా తదితర పన్నులు పంచాయతీలకు ఈ ఆర్థిక సంవత్సరంలో జమ కాలేదు. రాష్ట్ర ఆర్థిక సంఘాలు సిఫార్సు చేసిన నిధులనూ కేటాయించలేదు.

## గడప గడప కు - మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజ ల నుండి విశేష స్పందన:ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



కంచికచర్ల జూలై 24 ప్రజా పాలన ప్రతినిధి: పట్టణం లో గడపగడపకు -మన ప్రభుత్వం కార్యక్రమంలో భా గంగా ప్రతి ఇంటికీ తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథ కాల కరపత్రాలను ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పరిపాలన పై ప్రజలు- మహిళలుసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నామని తెలిపారు డ్రైనే జీ వ్యవస్థ -మంచి నీటి సదుపాయం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్య లు తీసుకుంటున్నామని అయన తెలిపారుఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, జడ్పిటిసి ,ఎం పీపీ , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ , వార్డు సభ్యులు , వాలంటీర్లు- సచివాలయ సిబ్బంది, పంచాయతీ అ ధికారులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తది తరులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ నిర్వహణకు విరివిగా దాతల వితరణ



నందిగామ జూలై 24 ప్రజాపాలన ప్రతినిధి:పట్టణంలో ని గత 14 రోజులుగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ చందర్లపాడు బస్టాండ్ ప్రాంతంలో ని ర్విరామంగా కొనసాగిస్తూ వస్తున్నారు అదే క్రమం లో ఆదివారం కూడా అన్నా క్యాంటీన్ కొనసాగించి పే ద లకు అన్నదానం భావించారు ఈ కార్యక్రమానికి ము ఖ్య అతిథులుగా మాజీ మంత్రి దేవినేని ఉమా మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హాజరై అన్నదాన వితరణ గావించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లా డుతూ అన్న క్యాంటీన్ కు విరాళాలు అందజేయ డానికిముం దుకు వస్తున్న దాతలకు పేరుపేరునా ఆమె హృదయ పూర్వక నా అభినందనలు తెలిపారు. ఆది వారం అ న్న క్యాంటీన్ వారికి విరాళాలు ఇవ్వడానికి ముం దు కు వచ్చిన పరిటాల,నక్కలంపేట గ్రామ తెలు గుదేశం పార్టీ వారు లక్ష రూపాయలు,పెండ్యాల గ్రామ మాజీ ఎంపీటీసీ మొహమ్మద్ అల్లి పాషా 50 వేల రూ పాయలు, గ్రామ సర్పంచ్ షేక్ ధిలావర్ పాషా 50 వే ల రూపాయలు అందజేశారు.

## సర్ ఆర్థర్ కాటన్ కు తెదేపా నేతల నివాళి



నరసాపురం, జూలై 24 (ప్రజాపాలన ప్రతినిధి) : సర్ ఆర్థర్ కాటన్ 223 వ వర్ధంతి సందర్భంగా ఆదివారం స్థానిక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, నియోజకవర్గ తెదేపా సీనియర్ నేత కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు సర్ అర్థర్ కాటన్ చిత్రపటానికి పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పొత్తూరి రామరాజు మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాల ప్రజలు, రైతులు సుఖ సంతోషాలతో జీవిస్తున్నారంటే దానికి కారణం సర్ ఆర్థర్ కాటన్ అని ఎన్ని శతాబ్దాలు గడిచినా ప్రజలు ఆయనను మరచిపోరని వాహనాలు లేని రోజులలో గుర్రం మీద ప్రయాణం చేస్తూ భద్రాచలం నుంచి ధవలేశ్వరం వరకు కొలతలను బేరీజు చేసుకుంటూ ధవలేశ్వరం బ్యారేజీని నిర్మించారని ఆయన సేవలు మరువలేనివని అన్నారు. కొవ్వలి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాల ధవలేశ్వరం ప్రాజెక్టు పితామహుడు, చరిత్రలో చిరస్మరణీయుడు సర్ ఆర్థర్ కాటన్ ప్రజల గుండెల్లో కాటన్ దొరగా నిలిచిపోయారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు కొప్పాడ రవీంద్రనాథ్, కొల్లు పెద్దిరాజు, తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, ముస్కాడి రవి, కావలిపురపు ధనలక్ష్మి, పెమ్మాడి శ్రీదేవి, గుడాల సునీత, సంకు భాస్కరనాయుడు, గల్లా బాబ్జి, గుడాల నాని, దొంగ పద్మారావు, తిరుమాని హేమంత్ వర్మ, సురేష్, కడిమి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 25, జులై 2022

# దేశాన్ని చక్కబెడతారా?

పాలకుడు మారితే పరిస్థితులు మారతాయని ఎక్కడైనా అనుకుంటారు. ఒక సంక్షోభం నుంచి మరొక సంక్షోభానికి ప్రయాణిస్తున్న శ్రీలంకకు ఆ సూత్రం పని చేయకపోవచ్చు. దేశాన్ని వదిలి పారిపోయిన గొటబయ రాజపక్సే స్థానంలో ఆయన పార్టీ ఆశీస్సులతోనే రణిల్ విక్రమసింఘే గురు వారం కొత్త అధ్యక్షుడిగా కొలువు తీరడంతో ఇప్పుడు పలువురి అనుమానం ఇదే. గొటబయ బదులు ఆయన మాట జవదాటని సన్నిహితులే గద్దెపైకి చేరడంతో పేర్లు మారాయే తప్ప, పాలన మారుతుందా అని సందేహిస్తున్నారు. 1977లో రాజకీయాల్లోకి అడుగు పెట్టినప్పటి నుంచి ఇప్పటికి ఆరుసార్లు ప్రధాని పదవినెక్కి, ఏ ఒక్కసారీ పూర్తికాలం పదవిలో లేని ఘనత రణిల్‌ది. కథ ముగిసిందనుకున్న ప్రతిసారీ రాజకీయంగా పునరుత్థానమై, గత అయిదు దశాబ్దాల శ్రీలంక రాజకీయ చరిత్రలో 'జిత్తులమారి నక్క'గా పేరొందారు. అధ్యక్షపదవి కోసం పలుసార్లు విఫలయత్నం చేసి, ఎట్టకేలకు బుధవారం పార్లమెంటరీ రహస్య బ్యాలెట్‌లో జీవితకాల వాంఛ నెరవేర్చుకున్నారు. ఇక దేశానికి తొమ్మిదో అధ్య క్షుడిగా ఎంతకాలం నిలబడతారు, ఎలాంటి ఎత్తులు జిత్తులతో కథ నడుపుతారన్నది ఆసక్తికరం. లంక చరిత్రలో తొలిసారిగా నేరుగా ఎంపీల మద్దతుతో ఎన్నికైన ఈ మాజీ వకీలు గురువారం పదవీ బాధ్యతలు చేపడుతూనే, ప్రజాందోళనకారుల్ని 'ఫాసిస్టులు'గా అభివర్ణించారు. ఉక్కుపాదం మోపుతానని తేల్చేశారు. పాఠశాలలో చిన్నప్పటి తన సహపాఠీ దినేశ్ గుణవర్ధనను ప్రధాని పీఠంపై కూర్చోబెట్టే పనిలోపడ్డారు. గొటబయ వర్గం మద్దతుతో సాగిన ఎన్నిక కానీ, పదవీ స్వీకారోత్సవానికి హాజరైన గొటబయ అన్న మహిందా ఆత్మీయత కానీ, రాజపక్సేయులకు నమ్మినబంటైన దినేశ్ ఎంపిక కానీ చూస్తే ఒకటి స్పష్టం. రణిల్ నుంచి రాజపక్సేల వ్యతిరేక పాలననైతే చూడలేం. గతంలో ఆరుసార్లు ప్రధానిగా పనిచేసిన రణిల్ రాజకీయంగా రాజపక్సేలకు ప్రతిపక్షమే. కానీ, వ్యక్తిగత అనుబంధాలతో వివాదాస్పద రాజపక్సే కుటుంబానికి ఆయన వీర విధేయుడు. కాబట్టి, దేశ దుఃస్థితికి కారణమైన రాజపక్సేలను గతంలో తాను ప్రధానిగా ఉన్నప్పటిలానే ఇప్పుడూ ఆయన కాపాడతారని నిరసనకారులు అభిప్రాయపడుతున్నారు. ఉద్యమం ద్వారా తాము డిమాండ్ చేస్తున్న రాజ్యాంగపరమైన మార్పు కానీ, చివరకు అధ్యక్షుడికి ముద్దరముడుపుగా అధికారాలు కట్టబెట్టే 'ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెన్సీ' విధానాన్ని కానీ రణిల్ మార్చకపోవచ్చని అనుమానిస్తున్నారు. అంటే, మొదట ప్రధాని స్థానం నుంచి మహిందా, తాజాగా అధ్యక్ష పదవి నుంచి ఆయన తమ్ముడు గొటబయ తప్పుకున్నా లంక వాసులు నిజాయతీగా ఆశించిన మార్పు రానే లేదు. రణిల్ తాజా వ్యాఖ్యలతో అసహనం పెరిగి, ఆందోళనలు కొనసాగే సూచనలున్నాయి. ఒకప్పుడు బలమైన 'యునైటెడ్ నేషనల్ పార్టీ' (యూఎన్పీ)కి నేతగా వెలిగినా, ఆనక జనా దరణ కోల్పోయి, 2020లో జాబితా విధానంతో పార్లమెంట్‌లో తమ పార్టీకి ఏకైక ప్రతినిధిగా మిగిలారు రణిల్. మొన్న మే దాకా రాజకీయంగా దాదాపు తెర మరుగైన ఆయనకు ఆపద్ధర్మ ప్రధాని హోదా, ఇప్పుడు దేశాధ్యక్ష హోదా అనూహ్యంగా వచ్చి ఒళ్ళోపడ్డాయి. లెక్కప్రకారం గొట బయ పదవీకాలం ముగిసే 2024 నవంబర్ దాకా ఆయన అధ్యక్ష హోదాలో ఉండాలి. ఇది ఆయనకు ముళ్ళకిరీటమే. కానీ, ఆర్థిక వ్యవహారాల్లో దిట్టగా పేరున్న ఈ పాశ్చాత్య అనుకూల సంస్కరణవాదికి 2001లో సింహళాన్ని ఆర్థిక మాంద్యం నుంచి బయటపడేసిన చరిత్ర ఉంది. ఈసారీ అలాంటి ఇంద్రజాలం చేయగలరా? చైనా పన్నిన అప్పుల ఉచ్చులో చిక్కుకుపోవడమే సింహళ ఆర్థిక సంక్షోభానికి కారణమని అమెరికాకు చెందిన సీఐఏ లాంటివి తాజాగా ఆరోపిస్తున్నా, అది నిజం కాదని విశ్లేషకుల మాట. కొలంబోకున్న అప్పుల్లో చైనావి సుమారు 10 శాతమే అనీ, లంకేయుల వార్షిక విదేశీ రుణ సర్వీ సింగ్‌లోనూ అవి 5 శాతం మించవనీ వారి లెక్క. అనేకచోట్ల నుంచి, ముఖ్యంగా అమెరికా నుంచి అధిక వడ్డీ రేట్లకు తెచ్చిన అంతర్జాతీయ సార్వభౌమ బాండ్లు ఈ ద్వీపదేశపు విదేశీ మారక నిల్వలు కరిగి, ఖాళీ అయిపోవడానికి ఓ ప్రధాన కారణం. 2002కి ఆ బాండ్లకు తిరిగి చెల్లించాల్సిన మొత్తం 1.5 బిలియన్ డాలర్లు మించి, మొన్న మేలో చెల్లించలేక చేతులెత్తేసి, దేశాన్ని దివాళా తీయించింది. ఆర్థిక, పాలనా సంస్కరణలే ఇప్పుడు రణిల్‌కు దిక్కు. సంప్రతింపుల్లో 3.5 బిలియన్ డాలర్ల ఐఎంఎఫ్ కార్యక్రమానికి ఓకే చెబితే, ఇతర ద్వైపాక్షిక సాయాలకూ మార్గం సుగమం అవుతుంది. అలాగే ప్రభుత్వ యంత్రాంగాన్ని పీడిస్తున్న అవినీతి, అధికార అలసత్వాన్ని వదిలించుకోవాలి. భారత్ లాంటి స్నేహదేశాలతో ఆర్థిక వారధి నిర్మించుకోవాలి. వివాదాస్పద ప్రాజెక్టులకు 6 శాతం వ్యాపార వడ్డీ రేటుతో అప్పులిచ్చి, ముక్కుపిండి వసూలుకు దిగిన చైనా కన్నా, ఆహారం, ఆరోగ్యం, ఇంధనాల సాయంలో తోడు నిలిచిన భారత్‌తో దోస్తీ పెంచాలి. భారత్ సైతం హాంగ్‌కాంగ్ చైనా నమూనాలో ద్వీపదేశంతో వాణిజ్య పెట్టుబడుల జోడీ కడితే ఉభయతారకం. గత రెండు నెలల్లో ఆపద్ధర్మ ప్రధానిగా కొంత ప్రయత్నించిన రణిల్ ఇకపై ఏం చేస్తారో చూడాలి. అయితే, పులుకడిగిన ముత్యాన్నని చెప్పుకున్నా, గతంలో కేంద్ర బ్యాంకులో ఇన్‌సైడర్ ట్రేడింగ్ లాంటి ఆరోపణల్ని ఎదుర్కొన్న ఆయన ఈసారీ అలాంటి బాట పడితే జాతి క్షమించదు. సింహళంతో పాటు ఇప్పుడు యావత్ ప్రపంచం చూపూ రణిల్ మీదే!

# ప్రశ్నే ప్రజాస్వామ్యానికి జీవనాడి



ఆదేశిక సూత్రాలనే కాదు, రాజ్యాంగం కల్పించిన హక్కులు కూడా ఆచరణలోకి రాకుండా కేంద్ర పాలకులు జాగ్రత్తపడుతున్నారు. అదేమని అడిగితే, మాటల తూటాలను కూడా బూతులుగా పరిగణిస్తున్నారు. ప్రశ్నించే గొంతులను నోరెత్తకుండా చేసి, యథేచ్ఛగా పాలన చేయడానికి రోజుకొక కొత్త చిట్కాలు వెలువడుతున్నాయి. వలస పాలకులైనా, నాడు దేశ పౌరుల స్వేచ్ఛను 'బందీ' చేయడానికి వినియోగించిన దేశ ద్రోహ నేర చట్టాన్ని రద్దు చేసు కున్నారుగానీ, మన పాలకులు దాన్నే పట్టుకుని వేలాడుతున్నారు. ఇప్పటికైనా దేశ ఉన్నత న్యాయస్థానంలో మంచి సంస్కరణలకు పునాది లేచింది. 'న్యాయం అనేది ప్రజల న్యాయబద్ధమైన హక్కుల్ని రక్షించడంలోనే కాదు, సామాజిక ఆర్థిక న్యాయాన్ని చేకూర్చడంలో కీలకమైన అంశంగా ఉండాలి.'

"ఒక వ్యంగ్య చిత్రకారుణ్ణి (కార్టూనిస్టు) దేశద్రోహ నేరారోపణపైన జైల్లో పెట్టడమంటే ఇక మన రాజ్యాంగం విఫలమైనట్టే!"

సుప్రీంకోర్టు గౌరవ న్యాయమూర్తి జస్టిస్ ధనంజయ వై.చంద్రచూడ్

"భావ ప్రకటనా స్వేచ్ఛకు దేశం హామీ పడిన మాట నిజమే నయ్యా, ఇంతకూ నువ్వు పాలక పార్టీ మనిషివి, అవునా?"

మంజుల్ కార్టూన్ (29 జనవరి 22)

"కర్ణాటకలోని బీజేపీ పాలనలోని అవినీతి నిరోధక విభాగం అధిపతిని నేను గట్టిగా మందలించినందుకుగానూ నన్ను బదిలీ చేస్తా మని బీజేపీ పాలకులు ఢిల్లీ నుంచి పరోక్షంగా బెదిరించారు."

కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హెచ్.పి.సందేశ్ (కోర్టులో బహిరంగ ప్రకటన 13 జూలై 22 నాటి వార్త)

వివిధ స్థాయుల్లో ఇలాంటి ప్రజాస్వామ్య వ్యతిరేక వైఖరులు, విధానాలు మెజారిటీ పాలక ప్రభుత్వం పేరిట దేశంలో చలామణీ అవుతున్నాయి. ఈ వాతావరణంలో రాజ్యసభను (పేరు ఎగువ సభ) పాలకపక్షం ఉపయోగించుకుంటున్న తీరు ప్రశ్నార్థకమవుతోంది. గతంలో కాంగ్రెస్ పాలకులు తమకు మెజారిటీ లోపించినప్పుడు కొన్ని కీలకమైన బిల్లులకు ఆమోదముద్ర వేయించుకోవడానికి రాజ్య సభలో అడ్డదారులు తొక్కడం మనకు తెలుసు. ఇప్పుడు ఆ తప్పుడు పద్ధతిలో భాగంగానే బీజేపీఆరెస్సెస్ కూటమి పాలకులూ రాజ్య సభను ఉపయోగించుకోవడానికి వెనుకాడటం లేదు. పరోక్ష పలుకు బడికి లేదా ప్రయత్నాలకు వేదికగా రాజ్యసభ మారుతోంది. గతంలో దేశ ప్రధాని హోదాలో పీవీ నర సింహారావు (కాంగ్రెస్)కు అస్తుబిస్తు మెజారిటీ ఉన్నప్పుడు, 'గట్టె'క్క డానికి వాటంగా ఉపయోగపడింది రాజ్యసభేనని మరచిపోరాదు. అందుకే అప్పుడూ, ఇప్పుడూ కూడా పాలకపక్షాలు రాజ్యసభ స్థానాలు పెంచుకోవడానికి అన్యమార్గాలు వెతుకుతున్నాయి. ఆ మార్గాల్లో ప్రధానమైన ఎత్తుగడగా రాష్ట్రాలను పరోక్షంగా ప్రభావితం చేయడం ఒకటి. వడ్డించేవాడు మనవాడైతే కడపంక్తిలో కూర్చున్నా పదార్థాలన్నీ బీరుపోకుండా చేరినట్టే, అలహాబాద్ కోర్టు తీర్పుతో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ తన పదవిని కోల్పోవలసి వచ్చినప్పుడు ఆమెను తాత్కాలికంగా గట్టెక్కించడానికి పరోక్షంగా సాయం చేసినవారు సుప్రీం న్యాయమూర్తి వి.ఆర్. కృష్ణయ్యరే! కాగా సుప్రీంకోర్టు ప్రధాన సీనియర్ న్యాయమూర్తిగా నియమితులు కావాల్సిన జస్టిస్ హెచ్.ఆర్. ఖన్నా ప్రభుత్వ పన్నాగాలకు లోనుకాకుండా ఉన్నందుకే అర్హమైన ప్రమోషన్‌ను కోల్పోవలసి వచ్చింది. అయినా ప్రజల మధ్య, న్యాయమూర్తుల మధ్య, ప్రజాస్వామ్య సంప్రదాయాల మధ్య జస్టిస్ ఖన్నా నిలబడ్డారు. అయితే, మన దేశంలో ఆయన్ని మరచిపోయాం! మరీ విచిత్రమేమంటే, ఎమర్జెన్సీ రోజుల్లో ఇందిర రాజకీయ డిటెన్షన్ ఉత్తర్వులను ఒక్క కలంపోటుతో రద్దు చేసినందువల్ల జైళ్ల నుంచి విడు దలైన రాజకీయ ఖైదీల్లో హెచ్చుమంది బీజేపీ డిటెన్యూలు కూడా ఉన్నా వాళ్లకూ ఖన్నా సేవలు గుర్తు రాకపోవడం గమనార్హం.

అంతేగాదు, బ్రిటన్‌లో రాణి క్వీన్స్ కౌన్సిల్‌లో విశిష్ట సభ్యుడైన హెచ్.హెచ్. యాస్క్విత్ (190816) ఇంగ్లండ్ ప్రధానమంత్రి హోదాలో ఉండి కూడా ఇంగ్లిష్ వాడి జైళ్లలో మగ్గుతూన్న మన బాల గంగాధర తిలక్‌ను ప్రస్తావించాడు. ప్రజానుకూలమైన జర్నలిజాన్ని (పబ్లిక్ జర్నలిజం) ఇంగ్లండ్ ప్రజలు గౌరవిస్తారనీ, అలాగే తిలక్ రాతలన్నీ పబ్లిక్ జర్నలిజంగానే పరిగణనలోకి వస్తాయనీ యాస్క్విత్ సమర్థించాడు. తిలక్ రచనల్ని పబ్లిక్ జర్నలిజంగా పరిగణించక పోతే, పత్రికా స్వేచ్ఛకే గండికొట్టినట్టు అవుతుందని హెచ్చరించాడు.

ఈ ప్రజాస్వామ్య సంప్రదాయాలను 'పరగడుపు'గా భావిస్తు న్నందునే మన పాలకులు దేశ వాస్తవ చరిత్రను పక్కకు తోస్తున్నారు. మహాత్మాగాంధీ మునిమనుమడు, చైతన్యశీలి అయిన తుషార్ గాంధీ, ఇంకా ఇతర గాంధేయులు ఒక ప్రకటన విడుదల చేశారు. బీజేపీ పాల కులు క్రమంగా దేశంలోని ప్రధాన గాంధేయ సంస్థలపై ఆధిపత్యం సాధించి నియంత్రించ బోతున్నారనీ, గాంధీ సిద్ధాంతాలకు భిన్నమైన సిద్ధాంతాలను చొప్పించే ప్రమాదం ఉందనీ వారు పేర్కొన్నారు. ఈ వ్యూహంలో భాగమే సావర్కార్ భజనను ముందుకు నెట్టడమని చెబుతూ, ప్రస్తుత కేంద్ర పాలకుల్ని తృప్తిపరచడం కోసం దేశ చరిత్రనే వక్రీకరిస్తున్నారనీ తుషార్ ప్రభృతులు దేశ ప్రజల్ని హెచ్చరించి అప్రమత్తుల్ని చేయవలసి వచ్చింది. ఇక, రాష్ట్రపతులను ప్రత్యక్ష ఎన్నికల ద్వారానే ఎన్నుకోవాలని భారత రాజ్యాంగ సభ సభ్యుడు ప్రొఫెసర్ కె.టి. షా అన్నారు. దీన్ని ప్రతిపాదిస్తూ ఓ చిత్రమైన వ్యంగ్యాస్త్రం రాజ్యాంగ సభ సభ్యుల పరిశీలనకు వదిలారు: "దేశ రాష్ట్రపతి దేశ ప్రధానమంత్రికి కేవలం ఓ గ్రామ్‌ఫోన్‌గా మాత్రమే పనిచేయాలని సభవారు కోరుకుంటు న్నారా?" అని షా ప్రశ్నించారు. అధ్యక్ష స్థానంలో ఉన్న వ్యక్తి తన అధి కారాలను కేంద్ర మంత్రి మండలి సహాయ, సలహాల మీద ఆధారపడి అమలు చేస్తారనీ, అందువల్ల రాష్ట్రపతులు కేవలం 'రబ్బరు స్టాంపు'గా వ్యవహరించడం కుదరదనీ లోక్‌సభ మాజీ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించిన పి.డి.టి ఆచార్య (14 జూలై 2022) వివరించారు. స్వతంత్ర భారత చరిత్రలో రాజేంద్రప్రసాద్, సర్వేపల్లి రాధాకృష్ణ లాంటి ఉద్దండులు కొన్ని విధాన నిర్ణయాలపైన ప్రభు త్వంతో బాహాటంగానే విభేదించి, ప్రభుత్వాల్ని ప్రభావితం చేయగలి గారని ఆచార్య గుర్తు చేశారు. అంతేగాదు, 'భారతదేశానికి రాష్ట్రపతులు అవసరమేగానీ, కేవలం రాష్ట్రపతి కార్యాలయ నిర్వాహ కులు మాత్రం కా'దని ఆచార్య అభిప్రాయం! ఇతర అన్ని పరిణామాలకన్నా, నేటి భారత పాలనా యంత్రాం గంలో విధాన నిర్ణయాల పరిధిలో అడుగడుగునా 'కొట్టొచ్చేట్టు' అశ్రద్ధ కనిపిస్తోంది. భారత రాజ్యాంగంలో ఏ ఆదేశిక సూత్రాలు పేద, నిరుపేద బహుజనుల భవిష్యత్తును తీర్చి దిద్దేందుకు దోహదం చేస్తాయో ఆ సూత్రాలనే పాలకులు పక్కనబెట్టడానికి అలవాటు పడ్డారు. ' ప్రజా బాహుళ్యం పట్ల ... రాజ్యాంగం కల్పించిన హక్కుల్నే కాదు, బాధ్యతల అధ్యాయంలో పేర్కొన్న ఆదేశిక సూత్రాలను కూడా ఆచరణలోకి రానివ్వకుండా పాలకులు జాగ్రత్తపడుతు న్నారు. అదే మంటే పార్లమెంట్‌లో, శాసనసభల్లో మాటల తూటాలను బూతు లుగా పరిగణించి, అసలు నోరెత్తకుండా చేసి, యథేచ్ఛగా పాలన కొనసాగించేలా రోజుకొక కొత్త చిట్కాలు వెలువడు తున్నాయి. మన వేలు విడిచిన వలస పాలకులైనా, నాడు దేశ పౌరుల స్వేచ్ఛను 'బందీ' చేయడానికి వినియోగించిన దేశ ద్రోహ నేర చట్టాన్ని ఇంగ్లండులో రద్దు చేసుకున్నారుగానీ, మన పాలకులు ఇంకా దాన్నే పట్టుకుని వేలాడుతున్నారు. కనీసం ఇప్పటికైనా దేశ ఉన్నత న్యాయస్థానంలో మంచి సంస్కరణలకు పునాది లేచింది. వాటిని కూడా అదుపు చేయాలన్న దుగ్ధ పాలకులను విడనాడటం లేదు. జస్టిస్ ఫజిల్ అలీ అన్నట్టు 'న్యాయం అనేది ప్రజల న్యాయబద్ధమైన హక్కుల్ని రక్షించడంలోనే కాదు, సామాజిక ఆర్థిక న్యాయాన్ని ఆచరణలో చేకూర్చడంలో కీలకమైన అంశంగా ఉండాలి'.

# 'సర్దుబాటు'తో అపరిమిత ప్రయోజనాలు



మార్పు నిరంతర ప్రక్రియ. పాత వాటి స్థానంలో అంత కన్నా మెరుగైన కొత్త విధానాలు, వ్యవస్థలు రావడం అనివార్యం, అభిలషణీయం కూడా. జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) అమలులో భాగంగా మన రాష్ట్రంలో పాఠశాలల సర్దుబాటుకు చూపుతున్న చొరవను ఇందులో భాగంగానే చూడాలి. అర్థం చేసుకోకుండా ఒక విధానాన్ని వ్యతిరేకించడం సరైన చర్య కాదని విద్యార్థుల తల్లిదండ్రులు, విమర్శకులూ గ్రహించాలి.కొంతమంది 'మా పాఠశాలను తరలించవద్దు' అంటూ ధర్నాలకు దిగడం మనం చూస్తున్నాం. ప్రభుత్వం పాఠశాలలను తరలిస్తున్నామని ఎప్పుడూ, ఎక్కడా చెప్పలేదు. మరి ఈ ఆందోళనకారులను ఎవరు తప్పుదోవ పట్టిస్తున్నారు?మన రాష్ట్రంలో చాలా గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలల్లో ఒకరు లేదా ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు. వారు ఒకటి నుండి 5వ తరగతి వరకు రోజుకు 9 నుండి 18 సబ్జెక్టులను బోధించాల్సి ఉంటుందనే విషయం తల్లిదండ్రులకు చాలామందికి తెలియదు. బోధనేతర పనులైన మధ్యాహ్న భోజనం ఏర్పాటు, టాయిలెట్ మెయింటెనెన్స్, పాఠశాల ఆవరణ శుభ్రత వంటి పనులను కూడా వీరు రోజూ పర్యవేక్షించాలి. ఈ పరిస్థితుల్లో పిల్లలకు హై క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించడం సాధ్యంకాదు. ఒక సబ్జెక్టును దానిలో నిష్ణాతుడైన ఒక టీచర్ బోధించినప్పుడే పిల్లలు ఎక్కువ ప్రయోజనం పొందుతారు. ఇదే మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఆశిస్తున్న నూతన విధానం. ఇది తెలియక పాఠశాలల ముందు ధర్నా చేస్తున్నారు.జాతీయ విద్యా విధానాన్ని అనుసరించి మన రాష్ట్రంలో విద్యా విధానంలో మరిన్ని మార్పులు వస్తాయి. శాటిలైట్ ఫౌండేషన్, ఫౌండేషన్, ఫౌండేషన్ ప్లస్, ప్రీ హై స్కూల్, హై స్కూల్, హై స్కూల్ ప్లస్‌లు విద్యా విధానంలో ప్రవేశిస్తాయి. ఈ విధానంలో ప్రస్తుతం ఉన్న హైస్కూళ్లు... హైస్కూల్ ప్లస్‌లుగా మారిపోతాయి. ఈ ప్లస్ స్కూళ్లలో ఇంటర్మీడియట్ కూడా ఉంటుంది. అంటే మూడవ తరగతి నుంచీ ఇంటర్మీడియట్ వరకూ మన ప్రభుత్వ పాఠశాలలు ఒకే చోట విద్యను బోధిస్తాయన్న మాట.ఎన్ఈపీలో భాగంగా ప్రాథమిక పాఠశాలల్లో చదువుకునే 3, 4, 5 తరగతులు చదువుతున్న విద్యార్థులను మూడు కిలోమీటర్ల లోపు ఉన్న అప్పర్ ప్రైమరీ లేదా హైస్కూల్‌లో చేర్చుతారు. దీనర్థం ఉన్న ప్రాథమిక పాఠశాలలను ఎత్తివేస్తారని కాదు. ప్రైవేటు పాఠశాలల్లో ఉండే ఎల్‌కేజీ, యూకేజీల్లాగానే గవర్నమెంట్ ప్రైమరీ స్కూళ్లలో ప్రీ ప్రైమరీ-1(పీపీ-1), ప్రీ ప్రైమరీ-2 (పీపీ-2) క్లాసులు ఏర్పాటు చేస్తారు. అలాగే ఫస్ట్ క్లాస్, సెకండ్ క్లాస్ తరగతులు కూడా ఉంటాయి. ఈ పాఠశాలల్లో రెండవ తరగతి వరకూ చదువుకున్న తర్వాత పిల్లలను మూడు కిలోమీటర్ల లోపు ఉన్న హైస్కూల్‌లో చేర్చుకుంటారు. ఇందువల్ల పిల్లలకు అపరిమిత ప్రయోజనాలు చేకూరుతాయి. మూడు, నాలుగు, ఐదు తరగతులను హైస్కూళ్ళలో సర్దుబాటు చేయడం ద్వారా పిల్లలకు ఒక్కొక్క సబ్జెక్టుకు ఒక్కొక్క టీచర్ ఉంటారు. కాబట్టి, అక్కడ హైస్టాండర్డ్‌తో సబ్జెక్టు బోధించడానికి అవకాశం ఉంటుంది. ప్రైవేటు స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియం చదివించడానికి ఏడెనిమిది మైళ్ల దూరంలో ఉన్న స్కూళ్లకు పంపిం చడంలో లేని ఇబ్బందులను మూడు కిలో మీటర్ల లోపలే... అన్ని హంగులతో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపిం చడానికి బాధపడటం సరికాదేమో తల్లిదండ్రులు ఆలోచించాలి. పాఠశాలల సర్దుబాటు విషయంలో టీచర్లు కూడా అపోహలను తొలగించుకోవాలి. వారి ఉద్యోగాలకు వచ్చే ముప్పు ఏమీ ఉండదు. కాంప్లెక్స్ లెవల్లో ఉపాధ్యాయులకు సర్దుబాటు, ఎన్ఈపీపై ప్రత్యక్ష తరగతులు అవసరం.

# పార్స్ ను బలోపేతం చేయడమే లక్ష్యం: నాగుల శ్రీనివాస్ యాదవ్...





హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ): సమ సమాజ నిర్మాతలు బుద్ధుడు, మహాత్మా జ్యోతిరావు పూలే, బాబా సాహెబ్ అంబేద్కర్ల ఆలోచనా విధానంతో బహుజన రాజ్యాధికారం కొరకు పనిచేస్తున్న పార్స్ కమిటీలను బలోపేతం చేయడానికి విశేష అనుభవం ఉన్న నాగుల శ్రీనివాస్ యాదవ్ ను తెలంగాణ స్టేట్ కో ఆర్డినేటర్ గా నియమించడానికి సంతోషిస్తున్నామన్నారు స్నేహ సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు. రాష్ట్రస్థాయిలో రాజకీయ అవగాహన ఉన్న 7 కులాలకు చెందినముఖ్యులతో పార్లమెంట్ / అసెంబ్లీ/ జిల్లా పరిషత్ జెడ్పీటీసీ, మండల పరిషత్, ఎంపీటీసీపరిధిలో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ పలు రంగాలలో పనిచేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా రాష్ట్రస్థాయి నుండి మండలస్థాయి వరకు నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయంతో అందరి సహకారంతోబహుజన రాజ్యాధికారాన్ని సాధిస్తారని ఆశిస్తున్నామని తెలిపారు.



## రోడ్లపై చేపలు పడుతున్న ప్రజలు



చందర్లపాడు జూలై 24 ప్రజా పాలన ప్రతినిధి:మండ ల పరిధిలో పొక్కునూరు గ్రామానికి వెళ్లే ఆర్.అండ్ .బి రోడ్డుపై వర్షం కారణంగా నీళ్లు నిలబడి చాలా ప్రాంతాల్లో గుంతలు ఏర్పడ్డాయి వాహనదారులకు చాలా ఇబ్బందికరంగా మారాయి కొంత మంది ప్రజలు ఈ ఏ ర్పడిన గుంతలలో చేపలు పడుతూ కెమెరాకు చిక్కా రు ప్రభుత్వం స్పందించి తక్షణమే బాగు చేయించాల ని ఈ సందర్భంగా ఆ గ్రామ ప్రజలు కోరుకుంటున్నా రు ఈ కార్యక్రమంలో అందుగుల్ల బాబురావు అరిగెల పూర్ణచంద్ర రావు తదితరులు ఉన్నారు.

## ఘనంగా మహీంద్రా యూనివర్శిటీ స్నాతకోత్సవం



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : దేశంలో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న బహుళ విభాగాల విద్యాసంస్థల్లో ఒకట్కైన మహీంద్రా యూనివర్శిటీ మొదటి వార్షిక స్నాతకోత్సవాన్ని శనివారం బహదూర్‌పల్లిలోని యూనివర్శిటీ క్యాంపస్‌లో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి కేటీ రామారావు ముఖ్య అతిథిగా, మహీంద్రా యూనివర్శిటీ చాన్సలర్ ఆనంద్ మహీంద్రా, భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ చైర్మన్ డాక్టర్ కృష్ణ ఎల్లా గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ 'ప్రపంచమంతా వయసు భారంతో కుంగుతుంటే ఇండియా మాత్రం నవ యవ్వన దేశంగా మారుతుంది. ప్రతి ఒక్కరూ యువతగా కాలేజీ నుంచి బయటకు అపారమై పరిజ్ఞానం, నైపుణ్యంతో వస్తుండటమే కాదు, సమాజ శ్రేయస్సుకు తమ వంతు తోడ్పాటునందించి మరో మారు చేంజ్ మేకర్స్‌గా నిలుస్తారని ఆశిస్తున్నాను' అని అన్నారు. ఆనంద్ మహీంద్రా మాట్లాడుతూ"ఇంటర్ డిసిప్లీనరీ విద్య అనేది సైన్స్, హ్యుమానిటీస్‌ను మిళితం చేసే హోల్ బ్రెయిన్ థింకింగ్‌ను వేగవంతం చేస్తుంది. ఈ తరహా భావి విద్యకు అంతర్జాతీయ కేంద్రంగా ఇండియా నిలిచే సామర్థ్యం ఉంది' అని అన్నారు. మహీంద్రా ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ చైర్మన్ వినీత్ నయ్యర్, టెక్ మహీంద్రా ఎండీ, సీఈవో సీపీ గుర్నానీ, యూనివర్శిటీ వీసీ డాక్టర్ యాజులు మేడూరి తదితరులు పాల్గొన్నారు.

## జనంలోకి జనసేన




గుడివాడ ప్రజాపాలన ప్రతినిధి జూలై 24: ఈ కార్యక్రమ ద్వారా ఈరోజు ఆదివారం ఉదయం 11 గంటలకు గుడివాడ పట్టణంలోని అతి పెద్ద కాలనీ అయినటువంటి ధనియాల పేట కాలనీకి వెళ్లి అక్కడ ప్రజల సమస్యలు మౌలిక వసతులు అందించటంలో ప్రభుత్వం ఎలా పనిచేస్తుందో తెలుసుకుని, కాలనీ వాసులు కు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలియజేసిన గుడివాడ నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ తెలిపారు. అక్కడ ప్రజలు వారి యొక్క సమస్యలు రోడ్లు గాని డ్రైనేజీలు గాని గత 20 సంవత్సరాలుగా ఎవరూ చేయలేదని ఇప్పుడే కొన్ని పనులు మొదలుపెట్టారని కానీ అవి కూడా నత్త నడకన నడుస్తున్నాయని ప్రజలు తెలిపారు. మేము పేద ప్రజలము నివసించే కాలనీ కాబట్టి ప్రభుత్వం రాజకీయ నాయకులు మమ్మల్ని పట్టించుకోవడంలేదని తెలియజేశారు. కావున మేము జనసేన పార్టీ తరఫున వారికి అండగా ఉంటామని తెలియజేశాము. ఈ కార్యక్రమంలో కొదమల గంగాధర్ (జిల్లా కార్యదర్శి),చింతా రామకృష్ణ (ఐటి కోఆర్డినేటర్) గాడి కిరణ్, వడ్డే గిరి, అర్జా కృష్ణ,సాయన రాజేష్, మజ్జి శ్రీనివాసరావు, బుడమ రాజు జేమ్స్ ,దుర్గారావు, వెంకటరమణ, శాంతి నాయుడు,అంజి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణులకు అన్యాయం చేస్తున్న జగన్



భీమవరం, జూలై 24 (ప్రజాపాలన ప్రతినిధి) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్రాహ్మణ సంఘటన యువజన విభాగం అధ్యక్షుడు చెరకుపల్లి సంతోష్ కుమార్ అధ్యక్షతన భీమవరం పట్టణంలోని హన్సిఫంక్షన్ హాల్లో రాష్ట్ర బ్రాహ్మణ యువగర్జన సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి హాజరైన జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ చంద్రబాబు ఏర్పాటుచేసిన బ్రాహ్మణ కార్పొరేషన్ మరియు క్రెడిట్ సొసైటీ పథకాలు ప్రస్తుత వైసిపి ముఖ్యమంత్రి జగన్ నిలిపివేసి బ్రాహ్మణులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఆర్.బి.ఎస్ వ్యవస్థాపకుడు ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఆనందసూర్య మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ పథకాలకోసం పోరాట దిశగా ఈరోజు రాష్ట్రం నలుమూలల నుండి బ్రాహ్మణులు, ఆర్.బి.ఎస్ కమిటీ నాయకులు యువగర్జన ద్వారా రాష్ట్రంలోని నలుమూలలకు తెలియజేసి బ్రాహ్మణులను చైతన్యపరిచి వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపుతామని తెలిపారు. ఈసమావేశములో జాతీయ ఆర్.బి.ఎస్ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యం, ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రావు, మాజీ ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు, నరసాపురం నియోజకవర్గ ఇన్చార్జి పొత్తూరి రామాంజనేయరాజు, టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారధి, తెలుగు మహిళా సంఘాల ప్రధాన కార్యదర్శి మెరగాని నారాయణమ్మ, రాష్ట్ర కార్యదర్శి కోళ్ళ నాగేశ్వరరావు, పచ్చిమగోదావరి జిల్లా ఆర్.బి.ఎస్ కార్యదర్శి వేలూరి శ్రీధర్, ఆర్.బి.ఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పెండ్యాల భవాని, రాష్ట్ర కార్యదర్శి గన్నవరపు శ్రీనివాస్, మిర్తిపాటి గున్నేస్వరరావు, టిడిపి నాయకులు మద్దుల రాము, గంటా త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆవిష్కరణలతో మెరుగైన వైద్యసేవలు

**ఐఎంఏ , అను హాస్పిటల్స్ ' అప్డేట్ -3 '**
**వైద్య సదస్సులో జస్టిస్ చీమలపాటి రవి**



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : నూతన ఆవిష్కరణల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం శుభపరిణామమని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవి పేర్కొ న్నారు . ఇండియన్ మెడికల్ అసోసియేషన్ , అను గ్రూప్ ఆఫ్ ఈ హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నగరంలోని ఫార్చ్యూన్ మురళీ పార్క్ హోటల్లో నిర్వహించనున్న వైద్య సదస్సును ప్రముఖ వైద్యుడు డాక్టర్ దుట్టా రామచంద్రరావు , ఐఎంఏ విజయవాడ చాప్టర్ ప్రెసిడెంట్ డాక్టర్ రసిక్ సంఘ్వి , అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ సీఈవో గాజుల రమేష్ , ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి . శ్రీదేవిలతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు . ముఖ్య అతిథిగా పాల్గొన్న జస్టిస్ చీమలపాటి రవి మాట్లాడుతూ దేశ ప్రగతిలో వైద్య , ఆరోగ్య రంగం కీలక భూమిక పోషిస్తుందని , ప్రజారోగ్య ప్రగతితోనే దేశ సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు . ఈ సదస్సుకు చీఫ్ ప్యాట్రన్గా వ్యవహరించిన అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్ సీఈవో డాక్టర్ గాజుల రమేష్ ప్రసంగిస్తూ న్యూరాలజీ , పీడియాట్రిక్ న్యూరాలజీ , కార్డియాలజీ , ఆర్థోపెడిక్స్ , న్యూరో సర్జరీలకు సంబంధించిన వివిధ అంశాలపై విస్తృతంగా చర్చించేందుకు , ఆయా విభాగాల్లో అందుబాటులో వచ్చిన ఆధునిక చికిత్సా విధానాలను అధ్యయనం చేసేందుకు ఈ సదస్సు చక్కటి వేదికగా నిలుస్తుందని చెప్పారు . ఈ సదస్సులో తొలిరోజు 16 అంశాలపై నిపుణులు ప్రసంగించారు . ఈ సదస్సుకు ఆర్గనైజింగ్ చైర్గా ప్రఖ్యాత న్యూరో సర్జన్ డాక్టర్ తీగల రమేష్ వ్యవహరించగా , ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా పీడియాట్రిక్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కె . దుర్గానగరాజు , న్యూరాలజిస్ట్ డాక్టర్ తోట నవీన్ , ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా డాక్టర్ ఎస్.కిరణ్ కుమార్ , డాక్టర్ అనిల్కుమార్ నరాలశెట్టి , డాక్టర్ కేవీ రవికుమార్ , డాక్టర్ సీఎస్ఆర్ . సాయికృష్ణ , డాక్టర్ కేవీ వరప్రసాద్ , డాక్టర్ ఎస్.విశ్వనాథ్ కార్తీక్ , డాక్టర్ మేదరమెట్ల సౌమ్య , డాక్టర్ పి.విశ్వేశ్వరరావు వ్యవహరించారు . గెస్ట్ ఫ్యాకల్టీలుగా బెంగళూరు నిమ్హాన్స్ మూమెంట్ డిజార్డర్ హెచ్ఓడీ డాక్టర్ వి.ప్రమోద్కుమార్ పాల్ , న్యూరాలజీ ప్రొఫెసర్ డాక్టర్ రవి యాదవ్ , గుంటూరుకు చెందిన ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ వి . రామతారక్ నాథ్ , విజయవాడ ప్రభుత్వాస్పత్రి న్యూరాలజీ హెచ్ఓడీ ప్రొఫెసర్ ఎన్వీ సుందరాచారి , ప్రముఖ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ కె . వెంకట్ శివకృష్ణ , ప్రఖ్యాత కార్డియాలజిస్ట్ డాక్టర్ జి.ఓబుల్ రెడ్డి , బెంగళూరుకు చెందిన న్యూరాలజిస్ట్ డాక్టర్ డి.శ్రీనివాసరాజు పాల్గొన్నారు .

## చెత్త పన్నుతో కాంట్రాక్టర్లకు దోచిపెడుతున్న జగన్..

**చెత్త నిర్ణయాల పాలకులపై తిరగబడాలి.**
**సిపిఐ నగర కార్యవర్గ సమావేశంలో**
**జిల్లా కార్యదర్శి జి. ఈశ్వరయ్య..**



కడప, ప్రజా పాలన ప్రతినిధి : పాలకుల చెత్త నిర్ణయాలపై జనం తిరగబడి బుద్ధి చెప్పాలని సిపిఐ జిల్లా కార్యదర్శి జి ఈశ్వరయ్య పేర్కొన్నారు. ఆదివారం సిపిఐ జిల్లా కార్యాలయంలో సిపిఐ నగర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంకు హాజరైన ఈశ్వరయ్య మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ దేన్నీ వదలకుండా ఆహార పదార్థాలు చివరికి స్మశాన వాటిక వస్తువుల పై కూడా 18% జిఎస్టి వసూలు చేస్తూ ఖజానా నింపుకుంటున్నాడని, అదే తరహాలో రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం కూడా చెత్తను కూడా వదలకుండా వాటిపై పన్నులు వేస్తూ జనం పై భారాలు మోపుతున్నాడని మండిపడ్డారు. అన్ని వర్గాల ప్రజలపై వ్యాపారస్తులపై ముక్కుపిండి చెత్త పన్నులు వసూలు చేస్తూ ఆ డబ్బులన్ని బడా కాంట్రాక్టర్లకు దోచిపెడుతున్నాడని విమర్శించారు. మోడీ, జగన్ ప్రభుత్వాలు ప్రజల జీవితాలకు గుదిబండగా మారాయన్నారు. జగన్ చెప్పేదానికి, ఆచరణలో అమలుకు భారీ వ్యత్యాసం ఉందని, అవినీతి రాజ్యమేలుతోందని ఆరోపించారు. పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ మహాసభల్లో చర్చించి ఉద్యమ కార్యాచరణ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు కే.సి.బాదుల్ల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నగర కార్యవర్గ సభ్యులు టక్కోలి మనోహర్ రెడ్డి, సావంత్ సుధాకర్, జి. వేణుగోపాల్, మద్దిలేటి, బ్రహ్మం, నాగరాజు, ఓబయ్య, మల్లికార్జున, భాగ్యలక్ష్మి, ఆర్ బాబు,మునయ్య, శంకర్ నాయక్ ,నాగిరెడ్డి,గంగా సురేష్, పుష్పరాజు, పకీరప్ప, నాగేంద్ర, షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.

## కవి సౌపాటీ ప్రభాకర్ కు సాహితీ రత్న అవార్డు ప్రధానం



పొన్నూరు జులై 24(ప్రజా పాలన ప్రతినిధి) : పద్మభూషణ్ గుర్రంజాషువా వర్ధంతి సందర్భంగా గుర్రం జాషువా స్మారక కళ క్షేత్రం దుగ్గిరాల వారిచే తెనాలిలోని కవిరాజుపార్కుహాలు నందు కవి సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. కవి సమ్మేళనానికి రాష్ట్రం నలుమూలల నుండి కవులు కళాకారులు హాజరయ్యారు. కవి సమ్మేళనం కు వచ్చిన కవులలో అత్యంత ప్రతిభా కలిగి కవులకు, సంఘ సేవకులకు నాటక కళాకారులకు ఎనిమిది మందికి గుర్రం జాషువా ప్రతిభా పురస్కారాలు అందజేసినారు. మన రెండు తెలుగు రాష్ట్రాల నుండి ఎనిమిది మంది కవులను ఎన్నిక చేసి గుర్రం జాషువా ప్రతిభా పురస్కారం అందజేయడం జరిగినది . అందులో మన పొన్నూరు మండల బ్రాహ్మణ కోడూరు గ్రామానికి చెందిన కవి సౌపాటి ప్రభాకర్ కు గుర్రంజాషువా ప్రతిబా పురస్కారం సాహితీ రత్న అవార్డు అందించారు. ఈ అవార్డును ఎమ్మెల్సీడొక్కామాణిక్యవరప్రసాద్జి ఎమ్మెల్యే ఆర్కె, ఇందుపల్లి రాజా పబ్లిక్ ప్రాసిక్యూటర్ర్ మరియు కళాక్షేత్ర వ్యవస్థాపకులు పెద్దిటీ యోహాన్ ల చేతుల మీదగాసౌపాట ప్రభాకర్ అందుకున్నారు. అనంతరం ఘనంగా సత్కరించి మెమొంటో ప్రశంసా పత్రం అందజేసి ప్రశంసలతో ముంచెత్తారు . పద్మ భూషణ్ గుర్రం జాషువా పురస్కారం పొందడం బ్రాహ్మణ కోడూరు కె గాక పొన్నూరు మండలానికి గర్వకారణం ప్రజలకు ఈ విషయం తెలిసి ప్రభాకర్ గారిని ప్రశంసలతో ముంచెత్తుతున్నారు.

## మచిలీపట్నం నియోజకవర్గ దివ్యాంగుల నూతన కమిటీలను ప్రకటించిన మాజీమంత్రి, పొలిట్‌బ్యూరోసభ్యులు కొల్లురవీంద్ర



మచిలీపట్నం టౌన్ : 24 జులై ప్రజాపాలన : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి ఆదేశాల మేరకు మచిలీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఈరోజు మచిలీపట్నం నియోజకవర్గ దివ్యాంగుల నూతన కమిటీను నియమించడం జరిగింది. మచిలీపట్నం నియోజకవర్గ దివ్యాంగుల కమిటీ అధ్యక్షుడిగా వీరమల్లు నాగరాజు, కార్యదర్శిగా గొల్కొండ ఖదీర్. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ దివ్యాంగుల కమిటీ సభ్యులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గమ్మ తల్లికి సారే సంతర్పణ



పొన్నూరు జులై24( ప్రజా పలన ప్రతినిధి) : పొన్నూరు పట్టణం జిబిసి రోడ్డు ప్రధాన రహదారి పక్కన ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని ఆదివారం పొన్నూరు పట్టణంలో ఘనంగా ఊరేగించారు. డప్పు వైద్యాలు భజనలతో అమ్మవారి ప్రతిమను తల పైన పెట్టుకొని స్త్రీ మూర్తులు జి బి సి రోడ్డు లో అమ్మవారి ఆలయానికి వెళ్లి భక్తిశ్రద్ధలతో పూజలు జరిపి సారే ను సమర్పించారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏడాది ఆషాడ మాసంలో అమ్మవారికి చీర సమర్పిస్తామని తెలిపారు. పెద్ద ఎత్తున మహిళా భక్తులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణులను మోసం చేస్తున్న ఈ వైసీపీ ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవు..




మచిలీపట్నం టౌన్ : 23 జులై ప్రజాపాలన:రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన ఆధ్వర్యంలో ఆదివారం భీమవరంలో నిర్వహించిన బ్రాహ్మణ యువ గర్జన రాష్ట్ర సదస్సుకు మచిలీపట్నం నుండి రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఏ ఆర్ కె మూర్తి, మచిలీపట్నం పార్లమెంట్ అధ్యక్షుడు, పి.వి. ఫణి కుమార్, రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన మచిలీపట్నం పార్లమెంట్ పెడన నియోజకవర్గానికి చెందిన ప్రధాన కార్యదర్శి, ఓరుగంటి యజ్ఞేశ్వర వెంకటచలం లతో పాటుగా మచిలీపట్నం పార్లమెంటు ఏడు నియోజకవర్గాల నుండి పలువురు బ్రాహ్మణులు భీమవరం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఏ ఆర్ కె మూర్తి, మచిలీపట్నం పార్లమెంట్ అధ్యక్షుడు పి.వి. ఫణి కుమార్, ప్రధాన కార్యదర్శి, ఓరుగంటి యజ్ఞేశ్వర వెంకటచలం లు సదస్సులో పాల్గొని పలు తీర్మానాలు చేసి, బ్రాహ్మణ సమస్యల పట్ల ముందుకు వెళ్లే విధంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్, వేమూరి ఆనంద సూర్య నాయకత్వంలో వెళ్లే విధంగా ప్రణాళికలు సిద్ధం చేశారు .సమావేశంలోని ప్రధాన తీర్మానాలు.బ్రాహ్మణులందరూ సమస్యల పై పోరాటం చేసేందుకు ఐక్యంగా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ వైసీపీ ప్రభుత్వ దౌర్భాగ్య పాలనకు చరమగీతం పాడే విధంగా అందరినీ కలుపుకుంటూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల వద్ద ఎండ కడుతూ బ్రాహ్మణులందరూ చంద్రబాబును ముఖ్యమంత్రి చేసే విధంగా ముందుకు సాగాలి అన్నారు.బ్రాహ్మణ కార్పొరేషన్ ను ఈ వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసినందున ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చే విధంగా బ్రాహ్మణులు అందరూ రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు చేసేందుకు సిద్ధపడే విధంగా సమావేశంలో తీర్మానించారు.బ్రాహ్మణ కార్పొరేషన్ నిర్వీర్యం దేవాలయాలపై దాడులు, అర్చక పురోహితులపై దాడులు జరుగుతున్న ఈ వైసీపీ ప్రభుత్వం ఎంత మాత్రం పట్టించుకోకపోవడం చే రాష్ట్రంలోని బ్రాహ్మణులను చైతన్య వరుస్తూ బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్, వేమూరి ఆనంద సూర్య నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్త పర్యటనలకు తీర్మానించారు. బ్రాహ్మణ కార్పొరేషన్ కు ఎన్నికల ముందు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇస్తానన్న వెయ్యి కోట్లు ఇవ్వకుండా, బ్రాహ్మణ కార్పొరేషన్ నిర్వీర్యం చేసి రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేద బ్రాహ్మణులు పడుతున్న ఇబ్బందులను రాష్ట్రంలోని ప్రతి జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుకు వెళ్లే విధంగా సమావేశంలో తీర్మానించారు. గత టీడీపి ప్రభుత్వంలో బ్రాహ్మణ కార్పోరేషన్ ద్వారా ఇచ్చిన విదేశీ విద్యను యువతకు వెంటనే అందజేయాలని, ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు అందజేయాలని తీర్మానించారు. దేవాలయాల సొమ్మును ప్రభుత్వ ఖజానాకు మళ్లిస్తూ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న కుట్రను ప్రజలకు తెలియజేసే విధంగా హిందువులందరినీ కలుపుకుంటూ రాష్ట్రవ్యాప్తంగా పోరాటం చేయాలని తీర్మానించారు.బ్రాహ్మణుల ఐక్యత కోసం నిరంతరం పాటుపడుతున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, బ్రాహ్మణ కార్పోరేషన్ మాజీ చైర్మన్, వేమూరి ఆనంద సూర్య ను సమావేశంలో మచిలీపట్నం పార్లమెంటు పరిధి నుండి భీమవరం సదస్సుకు వెళ్లిన పలువురు బ్రాహ్మణులు సత్కరించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం పార్లమెంటు పలు నియోజకవర్గాల నుండి విచ్చేసిన, మల్లంపల్లి కుమార్, కానుకొలను ఫణి కిరణ్ శర్మ, వేదాంతం చక్రవర్తి, బి.కుటుంబరావు, సింగరాజు భాస్కరరావు, కళ్యాణ్, రఘు, కాశీనాధుని సుధాకర్, అంబటిపూడి నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థపై కక్ష కట్టిన జగన్ మోహన్ రెడ్డి: మాజీమంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం టౌన్ : 24 జులై ప్రజాపాలన :ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విద్యావ్యవస్థపై కక్ష కట్టాడు అని మాజీమంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నంలో తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వి.ఆర్.సి.పై విజయవాడలో జరిగిన ధర్నాలో టీచర్ల పాత్ర ప్రాధానమైనదని వారిపై కక్ష కట్టి రాష్ట్రంలో విద్యావిధానాన్నే సర్వనాశనం చేస్తున్నాడు. భవిష్యత్తులో విద్యార్థులను బాలకార్మికుల మార్చే కుట్రలో భాగంగా స్కూల్స్‌ను హైస్కూల్స్‌లో విలీనం చేసి స్థానికంగా ఉన్న పిల్లలకు చదువును దూరం చేసే కుట్ర చేస్తున్నారు. టీచర్ల మీద ద్వేషంతో వారికై బ్రాందిషాపుల వద్ద డ్యూటీలు, బాత్రుంల వద్ద నిలబడి ఫోటోలు ఇలా వారిని కించపరుస్తూ అడుగడుగునా అవమానలకు గురిచేస్తున్నాడు. మరోవక్క పాఠశాలల విలీనంతో మిగిలిపోతున్న టీచర్లను చూపిస్తూ నూతన డిఎస్సీ లేకుండా చేస్తున్నాడు. డీ.ఎస్.సి. నమ్ముకుని వేలాది మంది నిరుద్యోగుల కోచింగ్ సెంటర్లలో రాత్రిపగళ్ళు కష్టపడుతున్నారు. వీరి భవిష్యత్తు అందకారంగా మారిపోతుంది. ఉదాహరణకు మచిలీపట్నంలో చిన్నాపురంలోని యానాది కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాలను మూసేసి హైస్కూల్‌లోకి కలిపేస్తే ఇక్కడ ఉన్న 4, 5 సంవత్సరాల పిల్లలు అంతదూరం ఉన్న హైస్కూల్ కి వెళ్ళి విద్యనభ్యసించగలరా ? అదే విధంగా గుండుపాలెంలోని పల్లెపాలెంలోని పాఠశాలను హైస్కూల్‌లో విలీనం చేశారు. ఇలా బందరులో 13 పాఠశాలలను విలీనం పేరుతో మూసేశారు. ఇప్పుడు ఆ పిల్లలు అంతదూరం వెళ్ళి చదువుకోలేక బాలకార్మికులుగా మారిపోవాల్సిందే కదా. ఇప్పటికే డిగ్రీలు, పీజీలు చేసిన వారిని వాలెంటీర్ ఉద్యోగం అని వారిని నీ కాళ్ళదగ్గర పడేసుకున్నావు, ఇప్పుడు పిల్లలకు చదువు లేకుండా చేసి మరో తరాన్ని బానిసలుగా మార్చేందుకు కుట్ర చేస్తున్నావు దీన్ని ముక్తంకంఠంతో ఖండిస్తున్నాం. పాఠశాలలు విలీనం చేసే ఆలోచన ఈ ముఖ్యమంత్రికి ఉన్నప్పుడు ఆరువేల కోట్లు ఖర్చుచేసి ఎందుకు నాడు నేడు అనే కార్యక్రమంతో ప్రజాధనం వృధాచేస్తున్నారు. కాంట్రాక్టుల పేరుతో ఆ డబ్బును దొబ్బేసి, మరోపక్క ఆ పాఠశాలలను విలీనం పేరుతో మూసేసి, ఆ పాఠశాల స్థలాలను అమ్మేసుకోవాలనే దురాలోచన స్పష్టమవుతోంది. రాష్ట్రంలో విద్యార్థుల పరిస్థితి ఆగమ్యగోచరంగా గతంలో రాష్ట్ర 10వ తరగతి పాస్ పర్సెంటేజ్ 94% శాతం వుండేది కానీ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత చరిత్రలో ఎప్పుడు లేని స్థాయికి దిగజార్చడు కేవలం 64%కు ఉత్తీర్ణతను పడేశాడు. గతంలో ఉన్న పాఠశాలలే, గతంలో ఉన్న టీచర్లే కానీ ఉత్తీర్ణత మాత్రం గతంలో లాగా రాలేదు అంటేనే అర్థమవుతుంది ఈ ముఖ్యమంత్రికి విద్యపై ఉన్న చిత్తశుద్ధి ఏంటో. అమ్మవడి అని గొప్పలు చెప్పుకునే జగన్ మోహన్ రెడ్డి ఈ సంవత్సరం ఎంతమందికి అమ్మవడి వేశాడు, ఇంకా ఎంతమందికి అమ్మవడి వేయాలో చర్చకు సిద్ధమా. ఇప్పటికీ అమ్మవడి వేయకుండా 50% మందిని వేధిస్తున్నాడు, కరెంటు బిల్లు పేరుతో అమ్మవడిని కూడా రద్దు చేస్తున్నాడు, ఎవరికీ ఎప్పుడు అమ్మవడి కట్ చేస్తారో వారికే తెలీని పరిస్థితి. ఇక జగన్ మావయ్య అని చెప్పించుకుంటూ ఆర్భాటాలు చేస్తున్న ఈ ముఖ్యమంత్రి కనీసం విద్యా సంవత్సరం మొదలై ఇన్ని రోజులు గడుస్తున్న పేద విద్యార్థులకు యూనిఫాం లేదు, బుక్స్ లేవు ఏచదువుకుంటారు, ఏం వేసుకుని స్కూల్‌కు వెళ్ళతారు జగన్ మోహన్ రెడ్డిఅని సూటిగా ప్రశ్నిస్తున్నా. పిల్లల జీవితాలను నాశనం చేసే 117 జీ.వో. వెంటనే రద్దు చేయాలి, జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న విద్యావిధానాన్ని రద్దుచేసి గతంలో లాగే స్కూల్ నడపాలని డిమాండ్ చేస్తున్నాం మన్నారు. అంతేకాదు రాష్ట్రంలో వర్షాలు వరదలతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే బుద్దున్న ఏ ముఖ్యమంత్రి అయినా తక్షణమే వారిని ఆదుకునేందుకు ప్రయత్నిస్తారు. కానీ మన ముఖ్యమంత్రి మాత్రం పార్టీ మీటింగ్‌లు పెట్టి వచ్చే ఎన్నికలలో 175 సీట్లు ఎలా గెలవలా అని సమావేశాలు నిర్వహిస్తున్నాడు. నీరో చక్రవర్తిలా రోమ్ నగరం తగలపడుతుంటే ఫిడేల్ వాయిస్తున్నట్లు జగన్ మోహన్ రెడ్డి కూడా ప్రజలు బురదలో పడి ఇబ్బందులు పడుతుంటే ఈయన గాల్లో తిరిగి పార్టీ మీటింగ్ పెట్టి ప్రతిపక్షాలను ఏవిధంగా అణచివేయాలి, ఎన్నికల్లో ఎలా గెలవాలని ఆలోచిస్తున్నాడు. కనీసం నష్టపరిహారం కోసమైన కేంద్రానికి ఎన్యూమరేషన్ చేసి పంట నష్టం అంచనా వేసి పంపకపోవడం శోచనీయం. ఎప్పుడు అప్పులకోసం, ఆస్థుల తాకట్టు పెట్టడం కోసం ఉండే ఆలోచనల్లో ఒకశాతమైన ఈ పేద ప్రజల గురించి ఆలోచిస్తే ప్రజలకు ఇన్ని సమస్యలు ఉండేవి కావని కొల్లు రవీంద్ర ఘాటు విమర్శించారు. మచిలీపట్నంలో డిడ్కో జిం3 ఇళ్ళవిషయంలో ఈ ప్రభుత్వం, స్థానిక వైసిపి నాయకులు కుట్రలు చేస్తున్నారు. గతంలో మేము 1850 మంది లబ్దిదారులకు ఇల్లు మంజూరు చేస్తే ఇప్పుడు వైసిపి నాయకులు కుట్రచేసి వారికి ఆ ఇళ్ళను ఇవ్వకుండా వారి అనుయాయులకు ఇచ్చుకునేందుకు, లేదా అమ్ముకునేందుకు కమీషన్ల కోసం కక్కుర్తితో నిజమైన లబ్దిదారులకు మోసం చేస్తున్నారు. పార్టీలు చూడం, ప్రాంతాలు చూడం, కులం చూడం అని చెప్పే జగన్ మోహన్ రెడ్డి ఎందుకు ఇప్పుడు నిజమైన లబ్దిదారులను తొలగించి వారి పార్టీవారికి ఇల్లు ఇచ్చుకుంటున్నాడు. రాష్ట్రంలో టాక్స్‌లు వైసిపి వారితో మాత్రమే కట్టించుకుంటున్నారా లేదు కదా ప్రజలందరితో టాక్స్‌లు కట్టించుకుని ఇప్పుడు పథకాలు పంపకాలలో మాత్రం వైసిపి వారికి మాత్రమే అంటున్నారు దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. అధికారులకు ఒక్కటే చెబుతున్నాం. ఈ వైసిపి నాయకులకు మీరు తలొగ్గి లబ్దిదారులకు అన్యాయం చేస్తే చట్టపరంగా, న్యాయపరంగా మీరు కోర్టులో దోషులుగా నిల్చోవాల్సి వస్తుంది. అయ్యన్న పాత్రుడు ఇంటి ప్రహరీ గోడను కూడా అధికారులు అత్యుత్సహంతో పగలకొట్టి ఇప్పుడు దోషులుగా కోర్టులు చుట్టు తిరుగుతున్నారు. మీరు కూడా టిడ్కో ఇళ్ళ విషయంలో రాజకీయాలు చేస్తే వారు కట్టిన డి.డి.లు ప్రభుత్వ మంజూరు పత్రాలతో కోర్టులలో మిమ్మల్ని దోషులుగా నిలబెడతాం అప్పుడు ఉద్యోగాలు పోయి రోడ్డున పడాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాం. ఇప్పటికైన వైసిపి నాయకుల మాయలోంచి బయటకు వచ్చి నిజమైన పేద ప్రజలు, లబ్దిదారులకు న్యాయం చేయాల్సిందిగా కోరుచున్నామని మాజీమంత్రి కొల్లు రవీంద్ర హితవు పలికారు.

# ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే గ్రంధి

భీమవరం, జూలై 24 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రజారోగ్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో 20 మంది లబ్ధిదారులకు రూ. 9 లక్షల 97 వేల విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు కార్పొరేట్ ఆస్పత్రులలో ఉచిత వైద్యాన్ని సుమారు 2 వేల 500 పైగా వ్యాధులకు అందించే విధంగా ముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని మన రాష్ట్రంలోని కార్పొరేట్ ఆస్పత్రులతోపాటు ఇతర రాష్ట్రాల్లో ఎంపిక చేసిన కార్పొరేట్ ఆసుపత్రులలో కూడా రోగులు ఉపయోగించుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకంలోకి రాని వ్యాధులకు సైతం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ రేవూరి గోగురాజు, బిసి సంఘాల జిల్లా అధ్యక్షులు కోడె యుగంధర్, ప్రభుత్వాస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కొప్పర్తి వీరరాఘవులు, పేరిచర్ల సత్యనారాయణరాజు, కందికట్ల ఎడ్వర్డ్, నల్లం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




## గుడివాడ పరిసర ప్రాంతాల్లో క్రీడల అభ్యున్నతికి కృషి







గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి 24 :ఎన్టీఆర్ స్టేడియం కమిటీ చేస్తున్న కృషి ఎనలేనిదని గుడివాడ తాసిల్దార్ ఆంజనేయులు కొనియాడారు. స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన షటిల్ పోటీలను ఆయన ప్రారంభించారు.స్వర్గీయ ఎన్టీఆర్ శత జయంతి వేడుకల్లో భాగంగా స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్కూల్స్ షటిల్ బ్యాట్మెంటన్ పోటీలను ఇండోర్ స్టేడియం షటిల్ కోర్టులో ఆదివారం నిర్వహించారు. గుడివాడ తాసిల్దార్ ఆంజనేయులు, స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ పాలేటి చంటి, సంయుక్త కార్యదర్శి పర్వతనేని ఆనంద్ లతో కలిసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో తాసిల్దార్ ఆంజనేయులు మాట్లాడుతూ క్రీడల అభ్యున్నతికి ప్రత్యేక స్పోర్ట్స్ క్యాలెండర్ రూపొందించి ఏడాది పొడువునా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, స్టేడియం కమిటీ అందిస్తున్న సహకారాన్ని గుడివాడ పరిసర ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ ఆంజనేయులు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ లంకదాసరి ప్రసాదరావు, స్టేడియం కమిటీ సభ్యులు బొగ్గవరపు తిరుపతయ్య, పట్టణంలోని పలు పాఠశాలలను చెందిన క్రీడాకారులు, కేడియం కోచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ స్వర్గీయ అడపా బాబ్జి జయంతి వేడుకలు




గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి 24:,బాబ్జీ అభిమానులు, మిత్రబృందం అధ్వర్యంలో ఉన్నవారికి కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. బాబ్జి స్మారకార్థం నిరంతర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా అభిమానులు పేర్కొన్నారు. స్వర్గీయ అడపా బాబ్జి జయంతి వేడుకల్లో భాగంగా ఇటీవల నిర్వహించిన వైద్య శిబిరంలో భాగంగా, చేసిన నేత్ర వైద్య పరీక్షల్లో, నేత్ర సమస్యలు ఉన్నవారికి నేడు గుడివాడ క్లబ్ లో నిర్వహించిన కార్యక్రమంలో కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు.ప్రజా నాయకుడు బాబ్జి స్మారక,ప్రజా హిత కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తామని ఈ సందర్భంగా బాబ్జి అభిమాన సంఘాల నాయకులు, మిత్ర బృందం సభ్యులు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బాబ్జి అభిమాన సంఘాల నాయకులు అడపా జగదీష్ (పండు),వైయస్ఆర్ సీపీ నాయకులు దండమూడి శేషగిరిరావు (గిరి బాబాయ్)., మచిలీపట్నం సి.ఐ రామకృష్ణ,బాబ్జి కుటుంబ సభ్యులు, అభిమానులు గరుడ కంటి వైద్య శాల వైద్యులు, పలువురు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా పట్టివేత..



మచిలీపట్నం టౌన్: 24 జులై ప్రజాపాలన : కృష్ణా జిల్లా ఎస్పీ జాషువా ఆదేశాల మేరకు స్పెషల్ బ్రాంచ్ సమాచారంతో మచిలీపట్నం డి.ఎస్.పి మాసూం భాష , మచిలీపట్నం టౌన్ సిఐ కొండయ్య పర్యవేక్షణలో మచిలీపట్నం ఎస్ ఐ నాగరాజు , ఎస్ బి ఎస్ ఐ కిషోర్ ఆధ్వర్యంలో మచిలీపట్నం టౌన్ రైల్వే స్టేషన్ దగ్గర్లో సారా తయారీ స్థావరంపై ఆకస్మిక దాడి నిర్వహించి సారా తయారు చేస్తున్న పెడనకు చెందిన పిండి వాసు, మచిలీపట్నం ఆదర్శనగర్ కు చెందిన పేరే శివ, పట్టుకొని వారి వద్ద నుండి 50 లీటర్లు సారా, సారా తయారు చేయడానికి ఉపయోగిం చే బట్టి సామాన్లు స్వాధీన పరుచుకుని 1000 లీటర్లు వాష్ ధ్వంసం చేయడం జరిగింది, ఎస్ బీ ఐ ఏ ఎస్ ఐ అడపా వెంకటేశ్వరరావు, ఎస్ బి హెచ్ సి జనార్ధన్ పి సి రహీం తదితరులు పాల్గన్నారు.

# అధికారం ఉన్నా, లేకున్నా, సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తా: టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు, జూలై 24, ప్రజాపాలన : అధికారంలో ఉన్న లేకున్నా, ఏలూరి ట్రస్ట్ ,నోవా అగ్రి గ్రూప్ ఆధ్వర్యంలో, సేవాకార్యక్రమాలు నిరం తరం కొనసాగిస్తానని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఆదివారం చిన్నగంజాం మండల కేంద్రంలో, ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, ఏలూరి ట్రస్ట్ ఆధ్వ ర్యంలో చేపట్టిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరం, రాజకీయాలకు అతీతంగా అనునిత్యం చేపడతానని వెల్లడించారు. కంటి చూపు లేక అనేక మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితులను, తాను స్వయంగా చూశానని, వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకే, ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.కంటి చూపు సక్రమంగా లేని వారికి,ఈ ఆపరేషన్లు ద్వారా కంటిచూపు తిరిగి వస్తుందన్నారు. ఉమ్మ డి ప్రకాశం జిల్లాతో పాటు నియోజకవర్గంలో, లక్ష మందికి ఉచిత కంటి ఆపరేషన్లు, చేయించడమే తన సంకల్పం అన్నారు. ఇప్పటివరకు ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 69 క్యాంపులు ఏర్పాటు చేసి, 50 వేలకు పైగా, ఉచిత కంటి ఆపరేషన్లు చేయించడం జరిగిందన్నారు. జిల్లాలో ఎక్కడ క్యాంపులు నిర్వహించినా, వేలాదిమంది క్యాంపుకు వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పర్చూరు నియోజకవర్గ ప్రజల ఆదరాభిమానాలతో ,ప్రేమతో, వాత్సల్యంతో, నన్ను గెలిపించారన్నారు. వాటన్నిటికీ మించి, ఒక శాసనసభ్యునిగా, ఈ ప్రాంతంలో ఎలాంటి అభివృద్ధి చేశానో, ప్రజలందరికీ తెలుసని, వాటి ద్వారా వచ్చే సంతృప్తి, ఉచిత కంటి ఆపరేషన్ లు చేయించడం ద్వారా వచ్చే సంతృప్తి, సరి సమానంగా ఉన్నాయన్నారు. నాకు ఈ కంటి వైద్య శిబిరాలు చాలా సంతృప్తినిచ్చాయన్నారు సౌజన్యంతో, ఏర్పాటు చేస్తున్న ఈ క్యాంపుల లో, ఎక్కడా చిన్న పొరపాటు లేకుండా, విజయవంతం కావడంతో, ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన వస్తుందన్నారు. ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, ఎక్కడ పొర పాట్లకు తావు లేకుండా, శస్త్ర చికిత్స లు చేస్తున్న యాజమాన్యానికి, సిబ్బందికి, ప్రత్యేక అభినంద నలు తెలిపారు. ప్రజలంతా ఉచిత కంటి వైద్య శిబిరాలను వినియోగించుకొని, జీవితాలలో వెలుగు నింపుకోవాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం పరుగుల జీవితంలో, మారుతున్న కాలా నుగుణంగా, ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటిస్తూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు.

ప్రజల నుంచి విశేష స్పందన , ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక పర్యవేక్షణ ఏలూరి ట్రస్ట్, శంకర్ కంటి ఆసుపత్రి, నోవా అగ్రి గ్రూప్, టౌలైట్ ల సంయుక్త ఆధ్వర్యంలో, చిన్నగంజాం జిల్లా పరిషత్ హై స్కూల్ లో, నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి, విశేష స్పందన లభించింది. ఉదయం 6 గంటలకు నియోజకవర్గంతో పాటు, ఉమ్మడి ప్రకాశం జిల్లా నలుమూలల నుంచి, వందలా ది మంది ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కంటి వైద్య శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరికి, రక్త పరీక్షలతో పాటు, బిపి, షుగర్ టెస్ట్ నిర్వహించారు. ఉచిత కంటి వైద్య శిబిరంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేశారు. ప్రారంభం నుంచి ఎమ్మెల్యే ఏలూరి అన్ని విభాగాలను పరిశీలించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, చర్యలు తీసుకోవాలని వైద్యులు, నాయకులకు సూచించారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ, నేనున్నానంటూ భరోసా కల్పించారు. ఎమ్మెల్యే ఏలూరి ప్రతి ఒక్కరిని పలకరించడంతో వృద్ధులు పులకించిపోయారు. ఎమ్మెల్యే ఏలూరి చేస్తున్న సేవా కార్యక్రమాలను పలువురు గుర్తు చేశారు. తమ ఆశీస్సులు నీకే అంటూ పెద్ద ఎత్తున ఆయనకు దీవెనలు అందించారు.

-- భారీ ఏర్పాట్లు ,, ఉచిత కంటి వైద్య శిబిరానికి, మొత్తం 1680 మంది హాజరు

జిల్లా పరిషత్ హైస్కూల్ లో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో, ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. చిన్నగంజాం మండలం నాయకులతో పాటు, తెలుగు యువత ఐటీడీపీ ఆధ్వర్యంలో, వాలంటీర్ల బృందం పటిష్ట ఏర్పాట్లు చేశారు. వైద్య పరీక్షలు కొచ్చే ప్రతి ఒక్కరికి, వారి న హాయకులకు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఏలూరి చేతుల మీదుగా ప్రారంభించారు. ఉచిత కంటి వైద్య శిబిరానికి, మొత్తం 1680 మంది హాజరు కాగా, 850 మందిని, ఆపరేషన్ కు రిఫర్ చేశారు. ఈ క్యాంప్ లో డాక్టర్ల ఎస్. దివ్యభార్గవి, లీసా, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# అజిరసం ఆధ్వర్యంలో జాషువా వర్ధంతి



అనంతపురం, ప్రజాపాలన ప్రతినిధి: ముఖ్య అతిథిగా విచ్చేసిన మహాబోధి కృష్ణమూర్తి "సాహిత్య విప్లవం జాషువా పద్యం" అని అన్నారు. సాహితీ వివక్షల నేదుర్కొని, సంస్కతంధ్ర పద్య పండిత్యాన్ని సరళీకృత భాషగా మలచి, తన జీవితనుభవాలనే, పద్య శైలిలోనే మానవీయ కోణంలో సరికొత్త విప్లవానికి నాంది పలికిన నవయుగకవి గుర్రం జాషువా అనీ అన్నాడు మహాబోధి కృష్ణమూర్తి. నగరంలోని అనంతపురంమాస పత్రికా కార్యాలయంలో అజిరసం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్ధంతి సభలో మహాబోధి కృష్ణమూర్తి ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. నగరం నడిబొడ్డున నెలకొల్పిన జాషువా విగ్రహం, నగరంలో రహదారుల అదునీకరణలో భాగంగా తొలగించినందున, అనంతపురం మాసపత్రిక కార్యాలయంలో జాషువా వర్ధంతి సభను ఏర్పాటు చేశారు. మొదటగా అతిథులు శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. పతికి రమేష్ నారాయణ, జాషువా సాహిత్య పీఠం పూర్వ అధ్యక్షులు డా. నేమకల్ రంగస్వామి, మహాబోధి సాహిత్య వేదిక అధ్యక్షులు కృష్ణమూర్తి,అజిరసం ఉపాధ్యక్షులు డా. అంకె రామలింగయ్య . జాషువా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం నిర్వహణ అధ్యక్షులుగా సాకే శ్రీ హరిమూర్తి వ్యవహారించగా, వక్తలు మాట్లాడుతూ.. జాషువా సాహిత్యం ఎప్పటికీ చిరస్థాయిగా ఉంటుందని, తాను అనుభవించిన కులవివక్షను, తన సాహిత్యం ద్వారా ధీటుగా ఎదురుకున్నారని, ఎక్కడైతే చీత్కారాల నిదుర్కొన్నాడో అక్కడే వారిచేతనే స్వర్ణ కంకణం, గండపెండేరం తొడిగించుకుని, ఏనుగుపై వినుకొండ వీధుల్లో ఊరేగింపుతొ వచ్చి గౌరవ సత్కారాలు అందుకున్నరన్నారు. ఎక్కడా నిరాశ పడలేదు, ఎప్పుడూ క్రుంగిపోలేదని, రెట్టించిన కసితో సాహిత్యానికి పదునుపెట్టి, అమానవీయ సంప్రదాయాలపై అక్షర అస్త్రాల నెక్కుపెట్టి జాషువా విజయం సాధించాడని, ఈరోజు వర్ధంతి నివాళులు గా స్మరించుకున్నారు. డా. అంకె రామలింగయ్య పాడిన జాషువా పద్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఆఖరుగా కెనరా బ్యాంక్ ఎస్సి ఎస్టీ సంఘం సభ్యులు రవికుమార్ మాట్లాడారు. చివరిగా అజిరసం ప్రధాన కార్యదర్శి తోట నాగరాజు, విచ్చేసిన అతిథులకు ధన్యవాదములు తెలిపి, వందన సమర్పణ చేశారు.

# సంక్షేమపథకాలతో పాటు, ఉపాధిఅవకాశాలు మెరుగుపడేలా చూడాలి: చేనేత జనసమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు మాచర్ల. మోహనరావు



చీరాల, జూలై 24, ప్రజాపాలన : సంక్షేమ పథకాలతో పాటు, ఉపాధి అవకాశాలు మెరుగు పడేలా, ఉత్పత్తి పెంచేలా పథకాలను రూపొందించితే, చేనేతలకు ఉపయోగకరంగా ఉంటుందని, రాష్ట్ర చేనేత జన సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు మాచర్ల మోహన రావు అన్నారు.చీరాల గోలి సదాశివరావు కల్యాణ మండపంలో, చేనేతల రౌండ్ టేబుల్ సమావేశం, దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర అధ్యక్షతన, చేనేత నాయకులు దామర్ల శ్రీకృష్ణ ప్రారంభ ఉపన్యాసం తో, సమావేశం ప్రారంభించారు. హాజరైన చేనేత ప్రముఖులు, నాయకులు, ప్రస్తుత పరిస్థితులు వివరిస్తూ, చేనేత పురోభివృద్ధి కి కావలసిన సూచనలు, ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపై, పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. మాచర్ల మోహన్ రావు మాట్లాడుతూ, సంక్షేమ పథకాలు తో పాటు, ఉపాధి అవకాశాలు మెరుగు పడేలా, ఉ



త్పత్తికి అవసరమైన పథకాలు రూపొందించి అమలు చేయాలని కోరారు. దామర్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ, చేనేత చీరలను పవర్ లూము పై తయారు చేయకుండా, చేనేత రిజర్వేషన్ యాక్ట్ ని అమలు చేయాలని కోరారు. కర్ణ లక్షరావు మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న నేతన్న నేస్తం, చేనేతలకు ఎంతో ఉపయోగపడుతుందని, అలాగే సొసైటీలో నిల్వ ఉన్న వస్త్రాలు కొనుగోలు చేసి, సొసైటీ లను బలోపేతం చేయాలని కోరారు. పింజల ప్రసాదరావు మాట్లాడుతూ, జనాభా దామాషా ప్రకారం చేనేతలు ఉన్న నియోజకవర్గంలో, చేనేతలకు ప్రజా ప్రతినిధులుగా ఉంటే, మన సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, అందుకే మనం కలసి కట్టుగా, ప్రణాళిక సిద్ధం చేయాలని కోరారు. గంజి ప్రసాదరావు మాట్లాడుతూ, నూలు పై వేసిన జి ఎస్ టి తగ్గించే వరకు, చేనేత వర్గం ఉమ్మడి కార్యాచరణ తో, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. జంజనం శ్రీనివాసరావు మాట్లాడుతూ, చేనేత పార్క్ కోసం ఉన్న స్థలాన్ని ఉపయోగించి, చేనేత రంగ అభివృద్ధికి కృషి చేయా లని సూచించారు. చేనేత నాయకులు మాట్లాడిన తరువాత, దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర మాట్లాడుతూ, నాయకులు చెప్పిన ప్రతి ఒక్క అంశాన్ని దృష్టిలో పెట్టుకుని, దేవాంగ కార్పొరేషన్ ద్వారా, ప్రభుత్వానికి నివేదిక సమర్పించి, సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని, మరియు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి గా భాద్యతలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో దామర్ల శివయ్య, గుద్దంటి సుధాకర్, బట్ట వెంకటేశ్వరరావు, పేరిశెట్ల పూర్ణ, అండగుండ నారాయణ, బండ్ల బాబు, బీరక పరమేశ్వరరావు, ఆలూరి శ్రీనివా స రావు, ఉడుత ప్రసాదరావు, మాచర్ల గౌరి, కందుల విజయ్ కుమార్, గుంటి శ్రీనివాసరావు, అల్లాడ మంగ ప్రసాద్, కర్ణిపాటి కృష్ణయ్య, అమిత్ కుమార్, ధనంజయరావు, సురేష్, మాస్టర్ వీవర్స్, నాయకులు మరియు చేనేతలు పాల్గొన్నారు.

# బాదుడే బాదుడు.. అయితే బ్రతికేదెలా...?

## ప్రభుత్వాన్ని ప్రశ్నించిన టీడీపీ చీరాల నియోజకవర్గ ఇన్ ఛార్జ్ యం.యం. కొండయ్య



చీరాల, జూలై 24, ప్రజాపాలన : నిత్యవసర వస్తువుల ధరలను పెంచి, ఆర్టీసీ చార్జీలను, పెట్రోలు డీజిల్ ధరలను సైతం పెంచి, టాక్స్ ల పేరిట, బాదుడే బాదుడు అన్నట్లు, వైసీపీ ప్రభుత్వం అరాచకంగా వ్యవహరిస్తే, పేద మధ్య తరగతి ప్రజలు బ్రతికేదెలా.? అంటూ, తెలుగు దేశం పార్టీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జి ఎం.ఎం.కొండయ్య ప్రభుత్వాన్ని నిలదీశారు. చీరాల నియోజక వర్గం , చీరాల మున్సిపల్ పరిధి లోని 24 వార్డులో, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలమేరకు, టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సూచనలను అనుసరిస్తూ, టీడీపీ చీరాల నియోజకవర్గ ఇంచార్జి యం.యం కొండయ్య ఆధ్వర్యంలో,నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. భారీ ఎత్తున హాజరైన వార్డు ప్రజలు బాణాసంచా కాలుస్తూ, దారి పొడవునా పూలు చల్లుతూ, ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నిద్దాని సత్యనారాయణ, డేటా నాగేశ్వరరావు, ఉసురు పాటి సురేష్, ఐటీడీపీ బిట్రా చైతన్య, గుత్తికొండ కిషోర్,వంకా.హరి కృష్ణ, లావేటి శ్రీనివాస్ తేజ, కొమ్మనబోయిన రజని, జిడ్డు శ్రీహరి,సిహెచ్.నరసింహం, డొక్కా ప్రదీప్, గంజి పురుషోత్తం, బొగ్గులపార్థసారథి , బందు గురవయ్య, కౌతవరపు జనార్ధన్, పలగొర్ల మస్తాన్రావు, నరాల తిరుపతి రాయుడు, తే లప్రోలు.నాగేశ్వరరావు, రామిరెడ్డి, పులిపాటి శేఖర్, వెంగళ భరత్, కూరపాటి పూర్ణ, కరిముల్లా తేజ, ఎం.లక్ష్మణ్, పైలా శ్రీనివాసరావు, కంచా ల రామాంజనేయులు, ఆంటోని, కాగితపు మంగపతి, రంబాబు, రామారావు, వెంకటరమణ, అయ్యప్ప దావూద్, కల్యాణి, దేవి శివ కుమారి, జంగిలి భాస్కర్, సర్విపల్లి రమేష్, కల్లెపల్లి రమణ, వెంకటేష్, దుర్గా, పైలా గణేష్, ఆలీ,సాయి,పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాధమిక పాఠశాల లను ముక్కలు చేయవద్దు.: ఏ.పి.విద్యాపరిరక్షణ కమిటీ డిమాండ్




గుంటూరు, ప్రజాపాలన ప్రతినిధి: ప్రాథమిక పాఠశాల లను ముక్కలు చేయవద్దు, ఉన్నత లను అస్తవ్యస్తం వేయవద్దు?ఖాళీగా ఉన్నా 30వేల ఉపాధ్యాయ పోస్ట్ లను వెంటనే భర్తీ చేయాలంటూ ఆంధ్రప్రదేశ్ విద్యా పరిరక్షణ కమిటి పిలుపు మేరకు నేడు గుంటూరు నగరం నందలి అంబేద్కర్ కూడలి నందు నిరసన ప్రదర్శనలు జరిగాయు. పరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ పట్నాయక్ మాట్లాడుతూ విద్యావ్యాపారాన్ని రద్దు చేయాలనీ,ప్రభుత్వ విద్యాసంస్థలను పరిరక్షణ చేయాలనీ,ఉపాధ్యాయ పోస్ట్ లను కుదించే జి.ఓ లు 84,85,117లనురద్దు చేయాలనీ కోరారు.ఎపిటిఎఫ్ (1938)రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.నరసింహారావు మాట్లాడుతూ ఈ జి.ఒ ల వలన ఉన్నత పాఠశాల లో ప్రాథమిక పాఠశాల ను విలీనం చేయుటం వలన పేద ప్రజలు విధ్యకు దూరం అవుతున్నారనీ అన్నారు. ఎపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సుబ్బారావు మాట్లాడుతూ ఉన్నత పాఠశాల లో సమాంతర మాధ్యమం లు ఉండాలనీ, ఉన్నత పాఠశాల లో ప్రాథమిక విలీన్నాన్ని విరమించి కోవాలనీ కోరారుఅధ్యక్షుడు జి.వెలాంగణిరాజు మాట్లాడుతూ తరగతి గదిలో విధ్యార్ధుల గరిష్ఠ పరిమితి ని గాని,వారంలో ఉపాధ్యాయుల గరిష్ఠ పీరియడ్ లను పెంచరాదనీ అన్నారు.ఎపిటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షుడు బెజ్జం సంపత్ బాబు మాట్లాడుతూ రద్దు చేసిన 4674 యస్.జి.టి పోస్ట్ లను పునరుద్ధరణ చేయాలన్నారు. పిడియస్ రాష్ట్ర అధ్యక్షుడు యు.గనిరాజు మాట్లాడుతూ ఖాళీగా ఉన్న 30 వేల ఉపాధ్యాయ పోస్ట్ లను వెంటనే భర్తీ చేయాలనీ డిమాండ్ చేసారుఎపిటిఎఫ్ అధ్యక్షుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక' జాతీయ విద్యావిదానం2020 ' ను అమలు చేయవద్దన్నారు.పిడియస్ జిల్లా అధ్యక్షురాలు జాన్సి మాట్లాడుతూ విద్య ను రాష్ట్ర జాబితాలో నికి తిరిగి మార్చాలని అన్నారు.ఈ నిరసన కార్యక్రమాలలో డిటిఎఫ్. జిల్లా నాయకులు పి.ప్రసాద్, ఎపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పి.రమేష్, అదనపు ప్రధాన కార్యదర్శి మోపిదేవి శివశంకర రావు,కె.యన్.పి.యస్.బి అధ్యక్షుడు విజయభాస్కర్, భీమ్ సేన్ సేవాదళ్ అధ్యక్షుడు యన్.నీలాంబరం,సామాజిక కార్యకర్త విల్సన్,అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సమాజసేవలో విశ్వ మానవుడు కండి





గుత్తి ప్రజాపాలన ప్రతినిధి: : లయన్స్ క్లబ్ అనంతపురం ఎలైట్, పామిడి, గుత్తి క్లబ్ సంగమం ప్రతిష్టాపన కార్యక్రమం గుత్తి లో విరూపాక్ష రెడ్డి కన్వెన్షన్ హాల్ లో ఆదివారం 24-07-2022 నజరిగింది. కార్యక్రమానికి హై కోర్ట న్యాయమూర్తి డా రాధాకృష్ణ కృపా సాగర్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ మరియు లయనిజంఅనేది ప్రపంచంలో 200 పైగా దేశాలలో పనిచేస్తున్న సంస్థ అని క్లబ్ సేవలనుకొనియాడారు. క్లబ్ సామజిక సేవలో పోటీ తత్వం ఉండాలని, ప్రజలకు సేవ చేసినప్పుడు మనం విశ్వ మానవులుఅవుతారు.లయన్స్ క్లబ్ పూర్వ గవర్నర్లు శ్రీ విజయకుమార్ రెడ్డి, శ్రీ చిన్నపరెడ్డి, శ్రీ రమేష్ నాథ్ రెడ్డి, జిల్లా నలుమూలల నుండి వివిధ క్లబ్స్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారులు పాల్గొంటున్నారు. వివిధ సేవ కార్యక్రమాలకు అంకురార్పణ ఈ సమావేశం నుండిజరుగును. రొటీన్ గా జరిగే సేవకార్యక్రమాలకుబిన్నంగా మానసిక వికలాంగుల కోసంమనో బంధు, కిడ్నీ వ్యాధిగ్రస్తులకు డైయలసీస్‌యూనిట్ ఏర్పాటుకు శాశ్వత కార్యక్రమం రూపకల్పన చేస్తున్నారు. జిల్లాలో అంధత్వ నిర్మూలన కోసం ఇప్పటికే మూడు కంటి శిబిరాలు ఏర్పాటు చేశామని నిర్వాహకులు లయన్ యం. విరూపాక్ష రెడ్డి, డా యం. సురేష్ బాబు తెలిపారు. ప్రత్యేక కార్యక్రమాలకు లయన్స్ క్లబ్ ఎలైట్, గుత్తి క్లబ్ ప్రసిద్ధి చెందాయనిలయన్ సత్యనారాయణ, సంబంధమూర్తి, కామేశ్వర రావు, మహిళా కమిషన్ సభ్యురాలు షేక్ రుఖియాబేగం, విడిజి నాగేశ్వర రావు, నాగేంద్ర ప్రసాద్తై, శ్యాం సుందర్, పృథ్వీ పాల్గొన్నారు. నూతన క్లబ్ అధ్యక్షులుగావైష్ణవ శ్రీనాథ్, డా మురళి కృష్ణ, శ్రీ కామేశ్వర రావు, కార్యదర్శులుగా వెంకట నారాయణ గౌడ్, జయరాం, చైతన్య ఎంపికయ్యారు. .

## ది గ్రే మ్యాన్ లో ధనుష్ పాత్రపై విమర్శలు వర్షం!



కోలీవుడ్ సూపర్ స్టార్ గా దూసుకుపోతున్న ధనుష్ ఒక్కసారిగా హాలీవుడ్ ప్రాజెక్ట్ ది గ్రే మ్యాన్ కన్ఫమ్ అయ్యే సరికి నెట్టింట ఏ రేంజ్ లో ప్రమోట్ అయ్యాడో చెప్పాల్సిన పనిలేదు. బాలీవుడ్ దిగ్గజాలకే రాని అరుదైన ఛాన్స్ కోలీవుడ్ నటుడు అందుకున్నాడంటూ ఓ రేంజ్ లో ప్రచారం సాగింది. ది గ్రే మ్యాన్ లో హీరో కాకపోయినా విలన్ పాత్రతో మెప్పించే వైనంపై మీడియా కథనాలు అంతకంతకు హైప్ తీసుకొచ్చాయి. ఈ సినిమా తర్వాత ధనుష్ రేంజ్ మారిపోతుందని..హాలీవుడ్ లో బిజీ స్టార్ గా మారిపోతాడని ప్రచారం పీక్స్ లో జరిగింది. దానికి తోడు రిలీజ్ కి ముందు ఓ యాక్షన్ వీడియోని కూడా నెట్టిం రిలీజ్ చేసారు. దీంతో ధనుష్ నెగిటివ్ రోల్ అయినా నెక్స్ట్ లెవల్లో కనిపిస్తాడని అంచానలే ఏర్పడ్డాయి. కానీ అవన్నీ ఒక్కసారిగా గాలిలో నీటి బుడగలో పేలిపోయాయి. నెట్ ఫ్లిక్స్ లో రెండు రోజుల క్రితం రిలీజ్ అయిన ది గ్రే మ్యాన్ చూసిన భారతీయులు..కోలీవుడ్ అభిమానులు ధనుష్ పాత్ర విషయంలో తీవ్ర నిరాశకు గురవుతున్నారు. అసలు ఈ పాత్ర ఎందుకు అంగీకరించాడంటూ విమర్శలు ఎక్కుపెడుతున్నారు? అతను విల్ పాత్ర పోషించాడా? స్టంట్ మ్యాన్ పాత్ర పోషించాడా? అంటూ విమర్శల రూపంలో సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. అవును ధనుష్ రోల్ కూడా అలాగే ఉంది. సినిమా మొత్తంలో ధనుష్ పాత్ర కేవలం 5 నిమిషాలే ఉంది. అదీ ఓ ఫైట్ సీన్ లో మాత్రమే కనిపిస్తాడు. మిగతా సినిమాలో ఎక్కడా ధనుష్ కనిపించడు. దీన్ని బట్టి ధనుష్ కనీసం పూర్తి స్థాయి క్యారెక్టర్ ఆర్టిస్ట్ కూడా కాదని తెలుస్తోంది. జూనియర్ ఆర్టిస్ట్ పాత్ర పోషించాడా? అని విమర్శలు వ్యక్తం అవుతన్నాయి. అయితే యాక్షన్ సన్నివేశంలో ఐదు నిమిషాలే చూపించినా ధనుష్ ఒకే అనిపించాడు. ఓ వైపు లేడీని..మరోవైపు హీరోతో ఫైట్ సీన్ ఆద్యంతం ఆకట్టుకుంది. అయితే ధనుష్ ఇంత చిన్న రోల్ పోషించడాన్ని అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. పాత్ర కి కేవలం పారితోషికం ఎక్కువగా చెల్లించడంతోనే ఆఫర్ కాదనలేక కమిట్ అయ్యాడా? లేక హాలీవుడ్ లో ఉ నికి కోసం చేసిన ప్రయత్నమా? అంటా నెటి జనులు కామెంట్లు పెడుతున్నారు. దయచేసి ఇలాంటి ప్రయోగాలు మళ్లీ భవిష్యత్ లో చేయొద్దంటూ కోరుతున్నారు. మరి ధనుష్ ఈ కామెంట్లపై ఎలా స్పందిస్తాడో చూడాలి.

## బన్నీ స్టైల్ కా బాప్ అనిపిస్తున్నాడే!



స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ రేంజ్ ఒక్కసారిగా మారిపోయింది. పుష్ప సక్సెస్ తో పాన్ ఇండియా స్టార్ గా అవతరించాడు. ఉత్తరాదిన తొలి సినిమాతోనే తన బ్రాండ్ ఏంటన్నది? చాటి చెప్పాడు. టార్గెట్ పాన్ ఇండియా మార్కెట్ అయినా ఒక్క హిందీ వసూళ్లే బన్నీ క్రేజ్ని అమాంతం పెంచేసాయి. పుష్ప - 2 తో ఆ క్రేజ్ రెట్టింపు అవ్వడం ఖాయం. ఇటీవలే ఇండియా టుడ్ కవర్ పేజీపై మెరిసాడు. ది సౌత్ స్వాగ్ టైటిల్ తో ఇండియా టుడే ప్రచురించిన ఆర్టికల్ బన్నీ స్థాయిని తెలియజేసింది. సౌత్ ఇండియన్ ఫిల్మ్ ఫెర్టినిటీ పై.. పాన్ ఇండియన్ సినిమాల పై పబ్లిష్ అయిన ఆర్టికల్ ముఖ చిత్రంగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ని హైలైట్ చేసారు. అల్లు రామలింగయ్య మనవడిగా.. అల్లు అరవింద్ వారసుడిగా.. మెగా స్టార్ చిరంజీవి అల్లుడిగా.. ఫిల్మ్ ఇండస్ట్రీలో అడుగుపెట్టిన అల్లు అర్జున్.. ఆ తరువాత అంచలంచెలుగా పైకొచ్చి తనకంటూ ఓ బ్రాండ్ ని క్రియేట్ చేసుకున్నారు. స్టైలిష్ స్టార్ గా యూత్ను అట్రాక్ట్ చేస్తూనే.. ఐకాన్ స్టార్ గా.. పాన్ ఇండియన్ స్టార్ గా తనను తాను ప్రూవ్ చేసుకున్నారు. బన్నీ అంటే ఇండియన్ మార్కెట్ లో ఓ వైబ్ ని తీసుకొచ్చారు. తాజాగా బన్నీ కొత్త ఫోటో ఒకటి నెట్టింట వైరల్ గా మారింది. బ్లాక్ టీషర్ట్ లో .. బ్లాక్ బ్యాక్ గ్రౌండ్ లో క్లిక్ మనిపించిన ఓ స్టైలిష్ ఫోటో అభిమానుల్ని ఆకట్టుకుంటుంది. ఇందులో బన్నీ స్టైల్ కా బాప్ అనిపిస్తున్నాడు. హెయిర్ స్టైల్.. వే ఆఫ్ లుకింగ్ అన్ని బన్నీ కొత్తగా ప్రజెంట్ చేస్తున్నాయి. స్టైలింగ్ విషయంలో బన్నీ అప్ డేటెడ్ వెర్షన్ అనొచ్చు. ఎప్పటికప్పుడు న్యూ లుక్ లో కనిపించడానికి ఎంతో ఆసక్తి చూపిస్తాడు. ఆన్ ది స్క్రీన్ అయినా..ఆఫ్ ది స్క్రీన్ అయినా స్టైలిష్ స్టార్ తగ్గేదేలే. ఇక బన్నీని తాజా లుక్ లో చూసి అభిమానులు మురిసిపోతున్నారు. స్టైల్..స్వాగ్ లో అన్నయ్యని కొట్టేది ఎవరటూ? కామెంట్లు పోస్ట్ చేస్తున్నారు. ఇలాంటి కామెంట్లకు నెట్టింట కొదవేలేదిప్పుడు.

## బ్లాక్ పాంథర్ కి మార్వెల్ ఘనమైన నివాళి!



వరల్డ్ వైడ్ మార్వెల్ మూవీస్ ఖ్యాతి గురించి చెప్పాల్సిన పనిలేదు. మార్వెల్ కామిక్ యూనివర్స్ లో తెరకెక్కిన అమెంజర్ సినిమాలకు ప్రపంచ వ్యాప్తంగా అభిమానులున్నారు. ఆ సిరీస్ అంటే ప్రత్యేకమైన క్రేజ్. మార్వెల్ నుంచి సినిమా రిలీజ్ అవుతుందంటేనే? అంచనాలు పీక్స్ లో ఉంటాయి. వరల్డ్ వైడ్ మార్కెట్ పై మార్వెల్ వేసిన బ్రాండ్ అది. అందుకే ప్రేక్షకాభిమానుల్లో అంత క్రేజ్. సూపర్ హీరో మూవీస్ లో రిలీజ్ అయిన బ్లాక్ పాంథర్ సంచలనాల గురించి చెప్పాల్సిన పనిలేదు. వరల్డ్ వైడ్ రికార్డు వసూళ్లతో బాక్సాఫీస్ నే షేక్ చేసిన చిత్రమది. ఇందులో నటించిన నటీనటులకు ప్రత్యేకమైన గుర్తింపు దక్కింది. తాజాగా బ్లాక్ పాంథర్ కి సీక్వెల్ గా గా వాకాండా ఫారెవర్ తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. ఇప్పటికే రిలీజ్ అయిన ట్రైలర్ అంచనాలు అంతకంతకు పెంచేస్తోంది. ట్రైలర్ తోనే సినిమాపై ఓ ఊపును తీసుకొచ్చారు. హాలీవుడ్ బ్లాక్ బస్టర్లనే తలదన్నతుందన్న అంచనాలు అప్పుడే మొదలైపోయాయి. నవంబర్ 11న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆ సంగతి పక్కనబెడితే..ఈ సినిమా ట్రైలర్ తో బ్లాక్ పాంథర్ లో నటించిన చాడ్ విక్ బోస్ మ్యాన్ కి ఘనమైన నివాళి దక్కింది. చాడ్ విక్ గతేడాది క్యాన్సర్ తో మృతి చెందారు. ఆయన్ని గుర్తు చేసకుంటూ..చాడ్ విక్ కి ఘన నివాళీగానే ఈ ట్రైలర్ ని రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. చాడ్ విక్ మొదటి భాగంలో బ్లాక్ పాంథర్ గా నటించిన సంగతి తెలిసిందే. ఆయన పాత్రకు ఎంతో గుర్తింపు దక్కింది. వరల్డ్ వైడ్ గా అభిమానులు ఏర్పడ్డారు. బ్లాక్ పాంథర్ అంత పెద్ద సక్సెస్ అయిందంటే చాడ్ విక్ పెర్ఫార్మెన్స్ కీలక పాత్ర పోషించదని చెప్పాలి. అందుకే ఇప్పుడాయనికి నివాళులు అర్పిస్తూ ట్రైలర్ తో ముందుకొచ్చారు. యూ ట్యూబ్ లో ఈ ట్రైలర్ కి కి మంచి రెస్పాన్స్ వస్తోంది. సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో నిలిచింది. ఈ సందర్భంగా ఈ చిత్రానికి దర్శకత్వం వహించిన ర్యాన్ కూగ్లర్ చాడ్ విక్ ని స్మరించుకుని కన్నీటి పర్యంతం అయ్యారు. హాలీవుడ్ పరిశ్రమలో చాడ్ విక్ ప్రభావం ఎప్పుడూ ఉంటుందన్నారు. ట్రైలర్ చూసి చాడ్ విక్ ఫ్యాన్స్ ఎమోషన్ కి గురవుతున్నారు.

## రవితేజ కోసం సోలోగా ఎదిగిన మరో హీరో




తెలుగు సినిమా పరిశ్రమలో చాలా చిన్న స్థాయి నుంచి ఇప్పుడు స్టార్ హీరోలుగా వెలుగొందిన వారి సంఖ్య మెల్లగా పెరుగుతుంది అని చెప్పాలి. ఇక అందరికంటే ఎక్కువగా చాలా కష్టపడి పైకి వచ్చిన హీరోలలో మాస్ మహారాజా రవితేజ ఒకరు. మొదట దర్శకుడు కావాలి అని ఆ తర్వాత క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా మారి అనంతరం హీరోగా తనకంటూ ఒక ప్రత్యేకమైన మార్కెట్ను క్రియేట్ చేసుకున్నాడు. మాస్ మహారాజా రవితేజ ఒకానొక సమయంలో మళ్ళీ డౌన్ అయినప్పటికీ కూడా క్రాక్ సినిమాతో ఊహించని విధంగా ఫామ్ లోకి వచ్చేసాడు. ఇక ప్రస్తుతం అతని నుంచి వస్తున్న రామారావు ఆన్ డ్యూటీ సినిమాపై ఓ వర్గం ప్రేక్షకుల్లో అంచనాలు పాజిటివ్ గానే ఉన్నాయి. ఈ సినిమాను జూలై 29న విడుదల చేయబోతున్నారు. అయితే ఈ క్రమంలో ప్రీ రిలీజ్ ఈవెంట్ ను భారీ స్థాయిలో నిర్వహించాలి అని చిత్ర యూనిట్ డిసైడ్ అయింది. ఇక ముందుగానే పక్క ప్రణాళికతో కొంత హైప్ కూడా క్రియేట్ చేశారు. ఫాన్స్ ఎవరు వచ్చినా కూడా తెల్లని చొక్కాలోనే రావాలి అని ఒక రూల్ కూడా పెట్టారు. దీంతో ఈ వేడుక స్పెషల్ అట్రాక్షన్ గా నిలవబోతోంది. జూలై 24న ఆదివారం రోజు సాయంత్రం 6 గంటలకు ప్రారంభం కాబోయే ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా ఎవరు వస్తున్నారు అనే విషయంలో మొదట అనేక రకాల రూమర్స్ వచ్చాయి. ఇక రవితేజ కోసం ఇండస్ట్రీలో ఎలాంటి బ్యాగ్రౌండ్ లేకుండా సోలోగా ఎదిగిన హీరో రాబోతున్నట్లుగా అఫీషియల్ గా ప్రకటన ఇచ్చారు. అతను మరెవరో కాదు నేచురల్ స్టార్ నాని అని ప్రత్యేకంగా పోస్టర్ కూడా విడుదల చేశారు. దీంతో ఈ వేడుకకు మరింత హైప్ పెరిగింది. ఈ ఇద్దరు హీరోలు కూడా సినిమా ఇండస్ట్రీలో చాలా కష్టపడి పైకి వచ్చిన వారే. మరి నాని రామారావు వేదికపై ఏ విధంగా మాట్లాడతాడో చూడాలి.

## అనసూయ ఇందుకే 'దర్జా' గా సైడ్ అయ్యిందా!



జబర్దస్త్ యాంకర్ అనసూయ వెండి తెర మీద బిజీ అయ్యింది. షో లు తగ్గించి సినిమాలు ఎక్కువ చేస్తున్న అనసూయ తాజాగా దర్జా సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అనసూయ హీరోయిన్ గా నటించే సాహసం ఎప్పుడు చేయడం లేదు. ఈ సినిమాలో కూడా హీరోయిన్ గా కాకుండా లీడ్ రోల్ లో... పైగా నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో ఈమె దర్జాగా కనిపించే ప్రయత్నం చేసింది. తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన దర్జా సినిమా బాక్సాఫీస్ బొక్క బోర్లా పడిందనే చెప్పాలి. మినిమం ఓపెనింగ్స్ కూడా దర్జా దక్కించుకోలేక పోయింది. శని ఆదివారాల్లో కూడా పరిస్థితి అలాగే ఉంది. సోమవారం కు ఈ సినిమా థియేటర్లలో ఉంటుందో లేదో అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దర్జా సినిమా ను ఏ ఎలిమెంట్ ను చూసి ఈ అమ్మడు ఓకే చెప్పిందో అర్థం కాలేదు. హీరోయిన్ గా ఆఫర్లు వస్తున్నప్పుడు వాటిని కాదని విలన్ వేషాలు వేయడం ఏంటో ఆమెకే తెలియాలి. పుష్ప సినిమా లో జోడీ అంటూ దర్జా ను ప్రమోట్ చేసేందుకు ప్రయత్నాలు చేశారు. కాని జనాలు దర్జా ను పట్టించుకున్న దాఖలాలు లేవు. సునీల్ ఉన్నా కూడా ఫలితం మాత్రం మారలేదు. అనసూయ ను ఒక పవర్ ఫుల్ లేడీ విలన్ గా చూపించే ప్రయత్నం ను దర్శకుడు సలీం చేశాడు. ఆ విషయంలో కాస్త సఫలం అయ్యాడు. కాని ఇతర అన్ని విషయాల్లో కూడా బొక్క బోర్లా పడ్డాడనే చెప్పాలి. కథ మరియు కథనంతో పాటు ప్రతి టెక్నికల్ ఎలిమెంట్.. సినిమా లోని మెయిన్ లీడ్ కాకుండా ఇతర పాత్రలు అన్నీ కూడా వీక్ గానే ఉన్నాయి. సినిమా ఫలితం ముందే అనసూయ కు తెలిసి ఉంటుంది. అందుకే ఆమె ప్రమోషన్ కు మెల్లగా సైడ్ అయ్యిందేమో అంటున్నారు. అనసూయ ఒక వేళ ప్రమోషన్ లో కనిపించి ఉంటే ఫలితం కాస్త అయినా వేరుగా ఉండేది అనేది కొందరి అభిప్రాయం. దర్జా సినిమా ఫలితం విషయంలో అనసూయ మరియు సునీల్ లు ఎలా రియాక్ట్ అవుతారో చూడాలి. ఇక నుండైనా వారు ఇలాంటి సినిమాలకు కథలకు దూరంగా ఉంటే మంచిదని అభిమానుల సలహా.

PAY BACK TO SOCIETY SNEHA CLUB
స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs, Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com